
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 19, నవంబర్ 2025 16 పేజీలు




ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : వృద్ధాప్యం వచ్చింది అంటే ఎన్నో సమస్యలు వెంబడిస్తాయి. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతుంటారు. ఎవరూ పట్టించుకోకపోవడంతో జీవనం ఎలా అని వృద్ధులు బాధపడుతుంటారు. జీవనం సాగించేందుకు వృద్ధాప్యంలో సైతం సమస్యలతో సతమతమవుతున్న వారు ఎంతోమంది ఉన్నారు. ముఖ్యంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు కుటుంబ సభ్యులు అండగా నిలబడాలి. కొంతమందికి పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఎవరు ఆసరా లేక అవస్థలు పడుతుంటారు. ఈ క్రమంలోనే ప్రభుత్వము చేయూత పథకం కింద వృద్ధులకు పింఛన్లు అందజేస్తుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంతవరకు కొత్త పింఛన్లు మంజూరు చేయలేదు. దరఖాస్తులు చేసుకునేందుకే పరిమితమయ్యాయి.

# ఎన్నాళ్లీ.. ఎదురు చూపులు

- దరఖాస్తులకే పరిమితమైన కొత్త పింఛన్ల మంజూరు
- వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్
- మంజూరుకు నోచని నిధులు
- కొత్త పింఛన్ల కోసం డిమాండ్

2 లో..

రెండు సంవత్సరాలుగా దరఖాస్తులు చేసుకొని ఎదురు చూస్తున్నామని వృద్ధులు, దివ్యాంగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నామని, చేయూత పథకం కింద పింఛన్లు వస్తే ఎంతోకొంత ఆసరా అవుతుందని భావించిన తమకు నిరాశ ఎదురవుతుందని ఆ వే ద న చెందుతున్నారు. కొత్తగా పింఛన్ల కోసం సూర్యాపేట జిల్లాలోని 23 మండలాల్లో 486 గ్రామాలలో సుమారు 25వేల మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఈ దరఖాస్తులన్నీ పెండింగ్‌లో ఉన్నాయి.






# యువత భవిష్యత్‌ను.. నాశనం చేసుకోవద్దు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రభాతవార్త నవంబర్ 18

యువత మత్తుపదార్థాల బారిన పడి భవిష్యత్తును నాశనం చేసు కోవద్దని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని గౌతమి జూనియర్ కళాశాలలో పోలీస్, జిల్లా సంక్షేమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాదకద్రవ్యాల దుర్వినియోగం పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మత్తు మందులు, ఆల్కహాల్ వంటి చెడు వ్యాసనాలకు యువత బానిసలు కావద్దని, ఇవి స్లో పాయిజన్ లాంటివని, ఒకసారి అలవాటైతే వదులుకోవడం



2 లో..

కష్టమని, దీనివల్ల భవిష్యత్తు నాశనం అవుతుందని అన్నారు. నిషేధిత పదార్థాలను తీసుకోవడం తప్పు అని, జీవితం బాగుండాలంటే కష్టపడి చదువుకోవాలని,



2 లో..

# డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి రూరల్ నవంబర్ 18 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లు అధికారులు, విద్యార్థులు, ఉద్యోగులతో మాదక ద్రవ్యాల నిరోధక సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

# రాజ్యాంగ హక్కులను కాల రాస్తున్న బిజెపి ప్రభుత్వం : సిపిఐ

కొండమల్లేపల్లి, 18 నవంబర్, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ హక్కులను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తున్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ




6వ పేజీలో..

## ఎన్నాళ్ళో ఎదురుచూపులు

(మొదటి పేజీ తరువాయి..)

ఒక్క కొత్త పింఛను కూడా మంజూరు కాకపోవడంతో ఎన్నాళ్ళు ఎదురు చూడాలని అంటున్నారు. ఈ దరఖాస్తులన్నీ ఆయా మండల పరిషత్ కార్యాలయాలలో పెండింగ్ దశలో ఉన్నాయి. కాగా 2021 ఆగస్టు మాసంలో గత ప్రభుత్వము వృద్ధాప్య పింఛన్ల వయసును 57 సంవత్సరాలకు తగ్గించింది. దీంతో అర్హులంతా దరఖాస్తులు చేసుకున్నారు. మీసేవ కేంద్రాల వద్ద క్యూ కట్టి 57 సంవత్సరాలు నిండిన వారంతా దరఖాస్తులు చేసుకోగా కొంతమందికి మాత్రమే పింఛన్లు మంజూరు చేయగా మరి కొంతమంది పింఛన్లు దరఖాస్తులు చేసుకునేందుకే పరిమితమైంది. ఇక ఆ తర్వాత పింఛన్లు కొత్తగా మంజూరు కాలేదు. అర్హులు మాత్రం మీ సేవ కేంద్రాల వద్దకు వెళ్లి దరఖాస్తులు చేస్తున్నారు. పింఛన్లు ఎప్పుడు మంజూరు చేస్తారని మండల స్థాయిలో, జిల్లాస్థాయిలో అధికారులను అడుగుతున్నారు. జిల్లాలో ప్రస్తుతము వృద్ధాప్య పింఛన్లు 52,593 మంది తీసుకుంటున్నారు. వితంతువులు 55,799 మంది, దివ్యాంగులు 18274 మంది, కల్లుగీత కార్మికులు 6499 మంది, చేనేత కార్మికులు 864 మంది వీరితోపాటు మరి కొంతమంది పింఛన్లను తీసుకుంటున్నారు. జిల్లావ్యాప్తంగా వివిధ కేటగిరీలకు చెందిన 1,45,211 మంది పింఛన్లను తీసుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులందరికీ పింఛన్లు ఇస్తామని ఇచ్చిన హామీ నిలుపుకోలేదని పలువురు వృద్ధులు, దివ్యాంగులు విమర్శిస్తున్నారు. అంతేకాకుండా వృద్ధాప్య పింఛన్లు రూ.4,016 కు పెంచుతామని ఇచ్చిన హామీ అమలు చేయలేదన్నారు. దివ్యాంగులకు రూ. 6,016 పెంచుతామని చెప్పి మొండి చేయి చూపారని అంటున్నారు. ఇచ్చిన హామీ నిలుపుకోలేని ప్రభుత్వము కొత్త పింఛన్లు మంజూరు చేస్తుందని పలువురు బాహాటంగా విమర్శిస్తున్నారు. కొత్త పింఛన్లకు చేసిన దరఖాస్తులను ప్రభుత్వము నుండి అనుమతి వస్తేనే ఆన్లైన్ చేస్తామని అధికారులు అంటున్నారు. ప్రభుత్వం నుండి నిధులు మంజూరు కాలేదని అధికారులు అంటున్నారు. గత ప్రభుత్వంలో కూడా చేసుకున్న దరఖాస్తులు కొన్ని పెండింగ్లో ఉన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క కొత్త పింఛను కూడా మంజూరు చేయలేదు. కూలీ నాలికి వెళ్లి పని చేసుకోలేని స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న వృద్ధులు, దివ్యాంగులు ఎంతోమంది ఉన్నారు. పింఛన్లు రాక వారు పడుతున్న బాధలు వర్ణనాతీతం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహాల పథకం ఇందిరమ్మ గృహాల పథకం, గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాకు 500 రూపాయల బోనస్, సన్న బియ్యం పంపిణీ, 500 రూపాయలకే సిలిండర్ తదితర పథకాలను అమలు చేస్తూ వృద్ధులను మాత్రం విస్మరించారని అంటున్నారు. వృద్ధాప్యంలో తమను ఆదుకుంటే బాగుంటుందని, తమను అనారోగ్య సమస్యల నుంచి గట్టెక్కించిన వారవుతారని పేర్కొంటున్నారు. కొత్తగా దరఖాస్తులు చేసుకున్న వారంతా కార్యాలయాలు చుట్టూ తిరగలేక ఆశలు వదులుకున్నారు. ప్రభుత్వం కూడా ఈ విషయంలో అంతగా స్పందించడం లేదు. ప్రస్తుతము చెల్లిస్తున్న పింఛన్లు కూడా జాప్యం జరుగుతుంది. సమయానికి చెల్లించటం లేదు. బడ్జెట్ లేకపోవడంతో ఆలస్యం అవుతుందని స్పష్టం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి అంత మాత్రంగా ఉన్నందున కొత్తగా పింఛన్లు మంజూరు చేయని పరిస్థితి ఏర్పడిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం పింఛన్ల చెల్లింపు భారంగా పరిణమించిన తరుణంలో కొత్త పింఛన్లు మంజూరు అవుతాయా అనేది ప్రశ్నార్థకంగానే మిగిలింది. అదేవిధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కొత్త పింఛన్లు మంజూరు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. నల్లగొండ జిల్లాలో 33 మండలాల్లో 868 గ్రామపంచాయతీలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలలో 428 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఆయా జిల్లాలోని వివిధ గ్రామాలలో వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకొని ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వము ఈ విషయంలో దృష్టి సారించి కొత్త పింఛన్ల మంజూరుకు చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు. ఇంతకు ముందు పలు పార్టీల నాయకులు కూడా కొత్త పింఛన్లు మంజూరు చేయాలని ఆందోళనలో కూడా చేపట్టారు. మండల, జిల్లాస్థాయిలో ఆందోళనలు చేపట్టి అధికారులకు వినతి పత్రాలు సైతం అందజేశారు. కానీ ప్రయోజనం కలగలేదు. వృద్ధులు, దివ్యాంగుల తరపున నిలబడి ఆందోళన చేసిన ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని ప్రతిపక్ష పార్టీల నాయకులు అంటున్నారు.

# అష్టదిగ్భంధనంలో రైతన్నలు

**ప్రభుత్వమే ఆదుకోవాలని రైతన్నల ఆవేదనలు**

**అధికారుల మౌనం రైతులకు శాపం,దళారులకు వరంగా మారింది**

**దళారులు చేతిలో ఏండ్లుగా దగా పడుతున్న రైతులు**



పినపాక, ప్రభాతవార్త

చిన్న,సన్నకారు రైతుల ఆర్థిక పరిస్థితి రానురాను దిగజారిపోతుంది.రైతులు నిత్యం దళారుల అష్టదిగ్బంధంలో పడి ఆర్థిక దోపిడీకి గురై పంట పండించడానికి తీసుకున్న అప్పులు తీర్చలేక ప్రాణాలు సైతం పోగొట్టుకుంటున్నారు. నాణ్యమైన విత్తనాలు దొరకవు,నాణ్యమైన పురుగు మందులు దొరకవు, వాతావరణ పరిస్థితులు అనుకూలించవు, నిరంతరంకూలీల సమస్య,పంట పండే లోపల పురుగుల దాడి,వైరస్ దాడితో పెట్టుబడి రాక అప్పులు పాలై రైతు కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయి.ఎంతో కొంత పంట చేతికి వచ్చే సమయంలో తుఫానులు కారణంగా సగం పంట నష్టపోతున్నారు.పంట చేతికి వచ్చే సమయంలో కాచుకొని కూర్చుంటున్న దళారులు పెట్టుబడుల పేరుతో,తేమ శాతం పేరుతో ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధర సైతం తగ్గించి ఒక క్వింటకు 200 నుంచి 300 వరకు లాభాలు చూసుకొని రైతులను అడ్డంగా దోచుకుంటు న్నారు. పంటను వాతావరణ నుంచి కాపాడుకోలేక తెచ్చిన అప్పుకు వడ్డీలు భారం మోయలేక దళారుల ఒత్తిడికి తాలొగ్గి రైతన్నలు నిత్యం నరకం అనుభవిస్తున్నారు.ముఖ్యంగా మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పండించిన పంట కొంత నష్టపోయి మిగిలిన పంటను సొమ్ము చేసుకుందామనుకునే సమయం లో దళారులు దాడి చేసి అరబెట్టకుండా తడిసిన ధాన్యం అని వెంటపడి తక్కువ ధరకు తీసుకొని దళారులు మాత్రం కింటాకు 200 నుంచి 300 వరకు లాభాలు పొందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా,రైతు బీమాతో పాటుసబ్సిడీ ఎరువులు అందిస్తున్న ప్పటికీ పంట పండిన తర్వాత రైతులు తమ పంటను అమ్ముకునే సమయంలో మోసపోతున్న సందర్భాన్ని అధికారులు చూసి చూడనట్లు వదిలేయడంతో దళారుల దందాకు అడ్డు కట్టలేక విచ్చలవిడిగా రైతులను నిలువునా దోచుకుం టున్నారు. దళారుల చేతిలో మోస పోకుండా చూసుకోవాల్సి న అధికారులు మౌనం వహించడంతో రైతులు ఆర్థికంగా తీవ్ర నష్టాలను చవి చూస్తున్నారు.రైతుల అవసరాలు తెచ్చిన అప్పులు వెంటనే కట్టాలని వడ్డీ భారం పడకుండదనే ఆలోచనను అలుసుగా తీసుకున్న దళారులు రైతులు పండించిన పంటను తక్కువ ధరకు తీసుకొని ఎక్కువ లాభాలు గడిస్తున్నారు. ఈ సందర్భంలో ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు కనీసం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అయిన అమ్ముకుం దామనుకున్నా చేసేది ఏమీ లేక సర్దుకొని తక్కువ ధరకు పంట అమ్ముకుని తప్పక తప్పించుకోలేక నష్టాలను భరిస్తున్నారు. రైతులకు ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు అందిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో దళారిల చేతిలో రైతులు మోసపోకుండా చర్యలు తీసుకునే అధికారుల మౌనం దళారులకు వరంగా రైతులకు శాపంగా మారింది.ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులు పూర్తిస్థాయిలో ఆర్థికంగా దెబ్బతిని నష్టాలు బారిన పడకుండా దళారులకు అడ్డుకట్ట వేసే చర్యలు తీసుకోవాలని రైతన్నలు అధికారులను వేడుకుంటున్నారు. దళారుల దందా అరికట్టనట్లాయితే వ్యవసాయ అనుబంధ రంగాలు పూర్తిస్థాయిలో దెబ్బతిని ఆర్థిక వ్యవస్థ సైతం కుప్పకూలుతుంది అన్నది నిజం.

## యువత మత్తుపదార్థాల బారిన పడి భవిష్యత్తును నాశనం చేసు కోవద్దు

(మొదటి పేజీ తరువాయి..)

చదువు వదిలేసి మత్తుమందులకు అలవాటు పడితే జీవితాంతం ఇబ్బందులకు గురికావలసి వస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారని, అందువల్ల క్రమశిక్షణతో, ఓపికగా చదువుకోవాలని, మంచి పౌరులుగా ఎదగాలని, చదువుతోపాటు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాల్సిన అవసరం ఉందని అన్నారు. అడిషనల్ ఎస్పీ రమేష్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత పైనే ఆధారపడి ఉందని, భారత దేశంలో ఎక్కువగా మానవ వనరులు ఉన్నాయని, యువత చెడుగా అలవాటులకు బానిస కావద్దని పిలుపునిచ్చారు. జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, కళాశాల ప్రిన్సిపల్ తదితరులు మాట్లాడారు. జిల్లా ఉపవైద్యా ఆరోగ్యశాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మత్తుపదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు

## డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. గంజాయి తోపాటు ఇతర మత్తు పదార్థాలు అమ్మినా,కొనుగోలు చేసి అక్రమ రవాణా చేసిన వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని కోరారు.డ్రగ్స్ రహిత సమాజ ఏర్పాటులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు తెలిపారు,అనంతరం నషాముక్త్ భారత్ అభియాన్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ పోస్టర్ ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, టీజేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు, వైద్య శాఖ అధికారి డా.మనోహర్,జిల్లాలోని పలు విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## పొగమంచులో వాహన ప్రయాణం ప్రమాదకరం

**పోలీస్ కమిషనర్**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

దట్టమైన పొగమంచు సమయాల్లో వాహన ప్రయాణం ప్రమాదకరమని,అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు నివారించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు.ఇటీవల పొగమంచు కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల దృష్టిలో పెట్టుకొని స్వల్ప నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని,పొగమంచు కారణంగా రోడ్లపై ఎదురుగా వచ్చే వాహనదారులు పాదచారులను గమనించే సామర్థ్యం గణనీయంగా తగ్గి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా వాహనాలను వేగంగా నడపకూడదని, ముందుగా వాహన పరిస్థితిని తనిఖీ చేసుకోవాలని, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ మాట్లాడటం, అనుకోకుండా ఓవర్టేక్ చేయడం, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలు వంటి ప్రమాదకర చర్యలు పూర్తిగా నివారించాలని సూచించారు.

## జైళ్లలో సంస్కరణల దిశగా అడుగులు

**డీజీ సౌమ్య మిశ్రా**

ఇల్లందు, నవంబర్ 18 (ప్రభాతవార్త):

రాష్ట్రంలోని జైళ్లలో ఖైదీల సత్ప్రవర్తనకు ప్రాధాన్యం ఇస్తూ పలు సంస్కరణాత్మక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర జైళ్లశాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా తెలిపారు. మంగళవారం ఇల్లందు సబ్జైలును ఆమె తనిఖీ చేశారు. తరువాత రికార్డులు పరిశీలించి, ఖైదీలతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు. తదుపరి విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఖైదీల పునరావాసం, ఉపాధి సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకత్వంలో సమగ్ర చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఖైదీల మానసిక ఉద్ధరణకు అనుగుణంగా స్వయం ఉపాధి కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నామని, తేనెటీగల పెంపకం, కర్పెంటరింగ్, సాంకేతిక విద్యలతో పాటు వివిధ వృత్తి శిక్షణలు అందిస్తున్నామని తెలిపారు. సత్ప్రవర్తనను ప్రదర్శించిన 213 మంది ఖైదీలను ఇప్పటివరకు విడుదల చేసినట్లు, వారిలో 35 మంది మహిళలు ఉన్నారని వెల్లడించారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా 31 పెట్రోల్ బంకుల్లో సుమారు 500 మందికి ఉపాధి కల్పించామని తెలిపారు. మూడేళ్లకుపైగా శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు స్వయం ఉపాధి కోసం బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తున్నామని, వారి పిల్లల వివాహాల పెంపుకు కూడా ఆర్థిక సహాయం అందజేస్తున్నామని పేర్కొన్నారు.

# విద్యుదాఘాతంతో దుకాణం దగ్ధం

### భారీ నష్టం 9 లక్షల విలువైన ఆస్తి నష్టం....

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్





**పెద్ద అడిశర్లపల్లి, 18 నవంబర్ ప్రభాతవార్త :** ప్రమాదవశాస్తూ విద్యుత్ ఘాతంతో మోటర్ మెకానిక్ షాపు దగ్ధం కావడంతో బాధిత కుటుంబానికి తొమ్మిది లక్షల ఆస్తి నష్టం జరిగిన సంఘటన నల్లగొండ జిల్లా పీఏ పల్లి మండలంలోని అజ్మాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది, ఇట్టి విషయం తెలుసుకున్న దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ షాపును సందర్శించి బాధితుడు పెరికేటి రామకృష్ణతో మాట్లాడి ప్రమాద సంఘటన జరిగిన వివరాలు గురించి తెలుసుకోవడం జరిగింది, సుమారు ..9 లక్షల విలువైన ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేయబడింది. పాడైన షాపు, దగ్ధమైన పరికరాలను పరిశీలించిన ఎమ్మెల్యే రామకృష్ణ కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం పెరికేటి రామకృష్ణతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ దుర్ఘటన ఎంతో బాధాకరమని, చిన్న వ్యాపారులుకు ఇలాంటి నష్టాలను భరించలేరని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం తరఫున తగిన నష్టపరిహారాన్ని అంద జేస్తామని, రామకృష్ణ తిరిగి తన జీవనోపాధిని కొనసాగించేందుకు పూర్తి సహాయ సహకారాలు చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. పూర్తిస్థాయి నివేదనను సంబంధిత శాఖలకు చేరవేసి త్వరితగతిన నష్ట పరిహారం మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గంజాయి ముఠా అరెస్ట్

### 1200 గ్రాముల గంజాయి, పల్సర్ బైక్, నాలుగు ఫోన్ ల స్వాధీనం



**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 18:** గంజాయి సరఫరా చేస్తున్న యువకుల ముఠాను హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్వాల అడ్డ రోడ్డ వద్ద నలుగురిని రెడ్ హ్యాండెడ్ గా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా హాలియా పోలీస్ స్టేషన్లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ హాలియా మరియు పరిసర ప్రాంతంలోని కొంతమంది గంజాయి అలవాటు పడి పల్నాడు జిల్లా మాచర్లకు వెళ్లి అక్కడ సరఫరాదారుల నుండి గంజాయి కొనుగోలు చేస్తూ ఉన్నట్లు విచారణలో తేలింది. మాచర్ల కు చెందిన చల్ల చిన ఆంజనేయులు అలియాస్ బండ అంజి, చల్లా పెద్ద ఆంజనేయులు అలియాస్ మ్యాక్స్ గుంటూరు ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకువచ్చి హాలియా ప్రాంత యువతకు విక్రయిస్తున్నారు. హాలియా కు చెందిన బైక్ మెకానిక్ మహమ్మద్ రియాజ్ బాబా, సెల్ ఫోన్ టెక్నీషియన్ సల్ల అజయ్, హాజారుగూడెం గ్రామానికి చెందిన విద్యార్థి షేక్ ఇషాన్ హుస్సేన్, మాచర్ల కు చెందిన మేస్త్రి చల్లా చిన ఆంజనేయులను నిందితులుగా గుర్తించి అరెస్టు చేశామని, మరో ముగ్గురు మాచర్ల కు చెందిన చల్లా పెద్ద ఆంజనేయులు అలియాస్ మ్యాక్స్, అలీ నగర్ చెక్పోస్ట్ కు చెందిన పంపు ఆపరేటర్ అమరవరపు జేమ్స్, హాలియా రెడ్డి కాలనీకి చెందిన డీజే ఆపరేటర్ కేశమల్ల అంజి పరారీ లో ఉన్నట్లు పేర్కొన్నారు. వారి వద్ద నుంచి 1200 గ్రాముల గంజాయి సుమారు విలువ 30,000, పల్సర్ బైక్ నాలుగు సెల్ ఫోన్లు, 2 వేల నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలపై జీరో టాలరెన్స్ సేవించే వారైనా, అమ్మే వారైనా ఎవరిని వదలమని మీ పరిసర ప్రాంతాలలో అలాంటి అనుమానితులు ఉన్నట్లయితే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని, అదేవిధంగా జిల్లాలో గంజాయి వినియోగం నుంచి యువకులు బయటపడడానికి రియాబిలిటేషన్ సెంటర్ ద్వారా పరిపూర్ణమైన వ్యక్తిగా తయారు కావచ్చు అన్నారు. ఈ ఆపరేషన్ను నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తనలో భాగంగా హాలియా సీఐ సతీష్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించామని అరెస్ట్ అయిన నిందితులను వైద్య పరీక్షలు అనంతరం కోర్టు రిమాండ్ తరలిస్తూ, పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు కొనసాగుతుందన్నారు. సమావేశంలో సిఐ సతీష్ రెడ్డి, ఎస్ఐ సాయి ప్రశాంత్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నేరెడుగొమ్ము మండల అభివృద్ధి కోసం కృషి చేస్తా

### దేవాలయల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

### పేర్వాల గ్రామంలోని హై లెవెల్ బ్రిడ్జిని త్వరలోనే పూర్తి చేస్తా

### దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**నేరేడుగొమ్ము (పెద్ద అడిశర్లపల్లి)18 నవంబర్ ప్రభాతవార్త:** నేరేడుగొమ్ము మండలం పేర్వాల గ్రామంలో మద్దిమడుగు జయరాం గురుస్వామి ఆశీస్సులతో భక్తి, శ్రద్ధలతో నిర్వహిస్తున్న గాయత్రి యజ్ఞ మహోత్సవం కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ యజ్ఞ వేదికను దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురుస్వామి తీర్థప్రసాదాలు అందించి ఎమ్మెల్యే గారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ పేర్వాల గ్రామంలోని హనుమాన్ దేవాలయ అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకరిస్తామని భరోసా ఇచ్చారు. ఆలయంలో ప్రహరీ గోడ, రోడ్డు సదుపాయం, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనులు వచ్చే ఏడాదికల్లా పూర్తి చేస్తామని ప్రకటించారు. పేర్వాల గ్రామానికి చేరుకునే రహదారిపై నిర్మాణంలో ఉన్న హై లెవెల్ బ్రిడ్జ్ ని నిర్మిస్తామని తెలిపారు. నేరెడుగొమ్ము నుండి పేర్వాల వరకు కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులు కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులపై గ్రామ ప్రజలు వ్యక్తం చేసిన సమస్యలను ఎమ్మెల్యే శ్రద్ధగా విని, అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాంత అభ్యున్నతి, ఆధ్యాత్మిక ప్రాచుర్యానికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని చెప్పారు. ఈ మహోత్సవంలో హనుమాన్ స్వాములు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శివాలయం చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ కు సతీవియోగం

### మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి సంతాపం



కట్టంగూర్, నవంబర్ 18, ప్రభాతవార్త, మండల కేంద్రానికి చెందిన శివాలయం చైర్మన్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్ సతీమణి ఎరుకల ధనమ్మ సోమవారం ఆకస్మికంగా మృతి చెందింది. ఈ సందర్భంగా కట్టంగూర్ కి చెందిన పలువురు ఆమె మృతికి తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి ధనమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, బుచ్చాల వెంకన్నగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు మర్రి రాజరత్నం, పోగుల చంద్రయ్యగౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, గుండు శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# సింగారం బిపిఎమ్ గర్భిణీ ధనలక్ష్మి ఆత్మహత్య యత్నం......

### ప్రాణాలు కాపాడిన ఎఎస్ఐ ప్రకాష్ బృందం......

### భువనగిరి ఆసుపత్రికి తరలింపు.....

**రాజాపేట, నవంబర్ 18, ప్రభాతవార్త :** రాజాపేటలో మంగళవారం సింగారం గ్రామానికి చెందిన బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ధనలక్ష్మి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. అద్దె ఇంట్లో బెడ్ రూమ్ కు గడియ పెట్టి ఫ్యాన్ కు చీరతో ఉరేసుకునే యత్నం చేస్తుండగా ఈ విషయం తెలుసుకన్న ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎఎస్ఐ ప్రకాష్ బృందం, ఎక్కడున్న వారి సహకారంతో తలుపును కష్టపడి తెరిచి మెడకు వున్న చీరను తొలగించారు. వెంటనే రాజాపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా మెరుగైన వైద్య సేవల కోసం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సమస్యల కారణమేనని ప్రాథమిక సమాచారం.

# పోలీస్ నుంచి రక్షణ కల్పించండి

### హెచ్ఆర్సిని ఆశ్రయించిన బాధితుడు

**గట్టుప్పల్(మర్రిగూడ)ప్రభాతవార్త** చింతపల్లి పోలీస్ నుంచి తనకు రక్షణ కల్పించమంటూ పెద్దగోని వెంకట్ అనే వ్యక్తి తెలంగాణా మానవహక్కుల సంఘంలో ఫిర్యాదు చేశారు. నెంబర్: 1472/సిఆర్/2025 పై ఈనెల 17న దీనిపై కేసు రిజిస్టరయినట్లు సదరు బాధితుడు తన ఫిర్యాదు ప్రతితో పాటు వివరించారు. ఎప్పుడో 2019 లో జరిగిన ఒక సంఘటనపై ఆనాడు రిజిస్టరయిన కేసులో తనను ప్రస్తుతం 3వ ముద్దాయిగా బనాయించి వేధిస్తున్నారని, దీనిపై జిల్లా ఎస్పి కి విన్నవించినా ఫలితం లేనందున తాను హెచ్ఆర్సిని ఆశ్రయించక తప్పలేదన్నారు. తాను వృత్తిపరంగా పత్రికా విలేకరిని అయినందున.,తరచూ ప్రజలకు ఉపకరించే వార్తలు రాస్తున్న క్రమంలో అనేక విధాలుగా వీరు తనపై ఇలాంటి కుట్రలు చేస్తున్నారని వాపోయారు. కాగా దీనిపై సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించి అసలేం జరిగిందో ఆరా తీసే ప్రయత్నం చేయగా వారు అందుబాటులోకి రాలేదు.

# దైవచింతలతోనే మానసిక ప్రశాంతత



**నేరేడుగొమ్ము (పెద్ద అడిశర్లపల్లి)18 నవంబర్ ప్రభాతవార్త:** దైవచింతతతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్ నాయక్ అన్నారు, మంగళవారం నాడు నేరడుగొమ్మ మండలం పేర్వాల గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ శ్రీ మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి గాయత్రి మహా యజ్ఞం కార్యక్రమం లో ఆయన పాల్గొని ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన్నారు, అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేరడగొమ్మ మండలం అధ్యక్షుడు లోకాసాని తిరుపతయ్య, పేర్వాల మాజీ సర్పంచ్ ఎస్ కె బషీర్, ధర్మ రెక్య తండ మాజీ సర్పంచ్ కేతవాత్ చెన్న నాయక్, పేర్వాల ఉమ్మడి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ జన్య నాయక్, వైజాక్ కాలనీ మాజీ సర్పంచ్ బావాజీ, మోసం గడ్డ తండ మాజీ సర్పంచ్ బాణవత్ భారత్. అజ్మపురం మాజీ సర్పంచ్ రామకృష్ణ కేతవత్ సూర్య తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT AND SESSIONS JUDGE, R.R.DISTRICT : AT : L.B.NAGAR**
**O.S.No. 1372 of 2018**

**Between:**
E.Sunitha & others ..Plaintiffs
**AND**
E.Rama Chander& others ..Defendants

To,
D-2. Endravath Raghuram S/o. Laxman, R/o. H.No.1-53, Pandarigudu Thanda, Neredugommu Mandal, Nalgonda District - 508248
D-3. Pathlavath Surya S/o. Pathlavath Chandriya
D-4. Indravath Takur Charan S/o. Indravath Ramchander
D-5. Indravath Ram Charan S/o. Indravath Ramchander
D-6. Indravath Ram Chandru S/o. Takriya
D-7. Indravath Bikitha D/o. Ram Chand
No.4, 5 & 7 Being minors, Rep. by their mother Indravath Sridevi
D-8. Indravath Sridevi W/o. Indravath Ramchander
No.3 to 8 are R/o. H.No.1-00, Pandarigudu Thanda, Neredugommu Mandal, Nalgonda District - 508248

Take notice that the Plaintiff herein filed the above suit seeking Partition and Separate Possession and Declaration, to declare the registered documents as null and void. You the defendants No.2 to 8 were impleaded in the said suit and the above suit O.S.No.1372/2018 is posted on 04-12-2025 at 10:30 A.M. for your appearance. You may appear in person or through Advocate, otherwise the matter will be heard in your absence.

**// BY ORDER OF THE COURT //**
**G.USHA RANI,**
Advocate
G-8, CSR Estates,
Plot No.42, HUDA Complex.
Saroornagar, R.R.District
**Cell: 9848665740**
Counsel for Plaintiff

# మండల అభివృద్ధికి ప్రాధాన్యత ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

*నడిగూడెం, నవంబర్ 18, ప్రభాతవార్త*

:నడిగూడెం గ్రామంతో పాటు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కోదాడ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి అన్నారు. నడిగూడెం మండల కేంద్రంలో ఎన్ఆర్ఇజిఎస్ నిధులు 20 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ పంచాయతీ నూతన భవనంను మంగళవారం ఆమె ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నడిగూడెంకు జిపి భవనం, సీసీ రోడ్లు నిర్మాణంతో పాటు నాలుగు అంగన్వాడి కేంద్రాలకు భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయని మరొక అంగన్వాడి సెంటర్ ని కూడా మంజూరు చేస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయమునకు కావలసిన అవసరాలకు నిధులు కేటాయిస్తానని తెలిపారు. నడిగూడెంలో



తేలికపాటి వర్షాలకు కూడ ఎస్సీ బీసీలు కాలనీలు మునుగుతున్నాయని కాలనీలకు ఇబ్బంది లేకుండా చెరువు అలుగుకు సంబంధించిన ప్రధాన వాగుకు శాశ్వత పరిష్కారం చూపుతానని తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, ప్రజలందరూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంను ఆదరించాలని కోరారు. భవనాలు లేని ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మిస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ భవనమును త్వరగా పూర్తి చేసినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కాంట్రాక్టర్ పల్లపు శ్రీనివాస్ ను అభినందించారు. అనంతరం పలువురు అధికారులు, పార్టీ నాయకులు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్, వేపూరు తిరుపతమ్మ సుధీర్, మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, ఆర్డీవో సూర్యనారాయణ, పి ఆర్ డిఈ హర్ష, తహశీల్దారు రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఏఈ లావణ్య, సింగిల్ విండో చైర్మన్ రాజేష్, స్పెషల్ ఆఫీసర్ రామునాయక్, పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి, మాజీ ప్రజా ప్రతినిధులు, అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ఫీల్డ్ అసిస్టెంట్, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## అయ్యప్ప మాల దారుల ఇరుముడి

*నడిగూడెం, నవంబర్ 18, ప్రభాతవార్త*

:మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన అయ్యప్ప మాల దారులు ఇరుముడి కట్టుకొని మంగళవారం శబరిమల బయలుదేరారు. స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం ఇరుముడి కట్టుకున్నారు. 40 రోజులపాటు కఠోర దీక్షలను ఆచరించి పూజలు, భజనలు నిర్వహించి ఎంతో నిష్టతో 40 రోజుల పాటు పూజలు చేపట్టి ఇరుముడితో శబరిమలకు బయలుదేరారు. అయ్యప్ప మాల దారుల కుటుంబ సభ్యులు, బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

*కోదాడ టౌన్ నవంబర్ 18 ప్రభాతవార్త.*



విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం క్రాస్ రోడ్ లోని మామిడి తోటలో విశ్రాంతి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావేళ్ళ సీతారామయ్య మాట్లాడుతూ కోదాడ కేంద్రంగా నిర్వహిస్తున్న విశ్రాంతి ఉద్యోగుల సేవలు జాతీయస్థాయిలో గుర్తింపు పొందాయన్నారు అన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలలో విశ్రాంతి ఉద్యోగుల భవనాలను నిర్వహించేందుకు సభ్యులు సహకరించాలని ఆయన కోరారు. మండల స్థాయిలో భవన నిర్మాణాన్ని పూర్తిచేసుకుని సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. విశ్రాంత జీవితాన్ని ఆరోగ్యంగా సంతోషంగా గడుపుతూ పెన్షనర్లు సమగటితంగా తమ హక్కుల సాధనకు కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా తదితరులు పాల్గొన్నారు అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, బొల్లు రాంబాబు పాల్గొన్నారు

## స్నేహితురాలికి ఆర్థిక సహాయం అందజేత

*చిలుకూరు, నవంబర్ 18, ప్రభాతవా*



మ్మునగాల మండలం నరసింహుల గూడెం గ్రామం లోని జడ్పీహెచ్ఎన్ స్కూల్లో 1999+2003 సంవత్సరంలో చదువుకున్నటువంటి చిన్ననాటి స్నేహితుల్లో చిలుకూరు మండల కేంద్రంలో నివాసం ఉంటున్న చిన్ననాటి స్నేహితురాలికి తోటి స్నేహితులు అండగా నిలిచారు. స్నేహితురాలు గాయత్రి భర్త వేణుగోపాలాచార్యులు అనారోగ్యంతో ఉండడంతో తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు అందరూ కలిసి 42 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహానికన్నా గొప్ప బంధం మరొకటి లేదని వారన్నారు. స్నేహితుల్లో ఎవరికి ఏ కష్టం వచ్చినా మేము ముందుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సరిత, స్రవంతి, ప్రేమలత, సంధ్య, లక్ష్మీ మ్రనారా యణ, రవి ఉపేంద్ర చారి, సుందరయ్య, చారి, జానీ పాషా తదితరులున్నారు.

## కార్యకర్తలకు అండగా బి ఆర్ ఎస్ : బొల్లం

*చిలుకూరు, నవంబర్ 18, ప్రభాతవా*



క్దోదాడ నియోజకవర్గంలోని ప్రతి బి ఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటామని బి ఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు, చిలుకూరు మండలంలోని నారాయణపురం గ్రామంలోని బి ఆర్ఎస్ కార్యకర్త మేకల భద్రయ్య ఇటీవల అనారోగ్యంతో గురికావడంతో ఆయనను మంగళవారం తన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాలన అన్ని రంగాలలో విఫలం చెందిందన్నారు. రాబోవు కాలంలో బి ఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు సొసైటీ చైర్మన్ అలస కాని జనార్ధన్, మండల పార్టీ అధ్యక్షులు అక్కినపల్లి జానకి రామాచారి, కో ఆప్షన్ సభ్యులు జానీ మియా నాయకులు తాళ్లూరి శ్రీనివాస్, గంధ్ర యాదగిరి, దేశ బోయిన సైదులు లింగస్వామి, వెంకట్, ఉపేందర్ తదితరులు ఉన్నారు

## డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

*నడిగూడెం, నవంబర్ 18, ప్రభాతవార్త:*



డ్రగ్స్ రహిత సమాజానికి నేటి యువత కృషి చేయాలని మాదకద్రవ్యాలకు మత్తుకు దూరంగా ఉండి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని నడిగూడెం కళాశాల ప్రిన్సిపాల్ డి విజయ నాయక్ పల్లె దవాఖాన వైద్యుడు డాక్టర్ హరినాథ్ పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ మహమ్మారి ఎంతో మంది యువత పెడదారి పట్టేందుకు దోహదపడుతున్నందున జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో యువతను చైతన్యపరిచేందుకు కృషి చేయాలన్నారు. డ్రగ్స్ తో కలిగే అనర్థాలను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అంగన్వాడీ కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## అందని అల్పాహారం

*నడిగూడెం, నవంబర్ 18, ప్రభాతవార్త :*

మెరుగైన ఫలితాల సాధనకు 9, 10 తరగతులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం సెప్టెంబర్ మాసంలో ప్రత్యేక తరగతులు ప్రారంభించారు. ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లి మెరుగైన ఫలితాలు సాధించాలని ఉద్దేశంతో ముందస్తుగా ప్రత్యేక తరగతులు నిర్వహించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సాయంత్రం పాఠశాల సమయం ముగిసిన తర్వాత గంటసేపు ఈ తరగతులు నిర్వహిస్తున్నారు. అల్పాహారం విద్యార్థులకు అందించకపోవడంతో నీరస పడిపోతున్నారు. మధ్యాహ్నం భోజనం చేసి సాయంత్రం 6 గంటల వరకు ఉండాలంటే ఇబ్బంది పడుతున్నారు. అల్పాహారం అమలు చేయకపోవడంతో ప్రత్యేక తరగతులకు హాజరయ్యేందుకు విద్యార్థులు అంతగా ఆసక్తి చూపటం లేదు. ప్రభుత్వము అల్పాహారం అందించేందుకు నిధులు విడుదల చేయలేదు. దీంతో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కూడా ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. దాతలు ముందుకొచ్చి అల్పాహారం అందజేస్తే విద్యార్థులకు పెడుతున్నారు. కొన్ని పాఠశాలల్లో దాతలు సహకరిస్తున్నారు. కొన్ని పాఠశాలలకు దాతలు ముందుకు రాని పరిస్థితి ఏర్పడింది. సూర్యాపేట జిల్లాలో 229 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. 9, 10 తరగతులకు సంబంధించి జిల్లాలో 17వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. గతంలో రోజుకు 15 రూపాయలు అల్పాహారం కింద ఖర్చు చేశారు. ఈ సంవత్సరం అల్పాహారం అటకెక్కింది. విద్యార్థులు నీరసించకుండా ఉండాలంటే అల్పాహారం అందించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

## దివ్యాంగులకు దక్కని గౌరవం

*కోదాడ టౌన్ నవంబర్ 18 ప్రభాతవార్త*

సాటి ప్రయాణికుల సహకారం లోపించడంతోపాటు సిబ్బంది బాధ్యతారాహి త్యం తో ఆర్టీసీ బస్సులలో దివ్యాంగులకు సీనియర్ సిటిజన్లకు కల్పించిన సౌకర్యాలు అందకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న సంఘటనలు నిత్యం కోదాడ ఆర్టీసీ డిపో పరిధిలో చోటుచేసుకుంటున్నాయి. ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పల్లె వెలుగు ఎక్స్ప్రెస్ బస్సులలో ప్రత్యేకంగా దివ్యాంగులకు సీనియర్ సిటిజన్లకు సీట్లు కేటాయించినప్పటికీ ఇతరులు వాటిని ఆక్రమించడంతో విధి లేని పరిస్థితుల్లో నిలబడి వారు ప్రయాణించవలసిన పరిస్థితి నిత్యం అన్ని బస్సులలో కనిపిస్తుంది. వీరికి కేటాయించిన సీట్లలో ఇతరులు కూర్చున్న సమయంలో కనీసం వారిని అడ్డుకునేందుకు కండక్టర్ ఎలాంటి చొరవ తీసుకోకపోవడంతో దివ్యాంగులు సీనియర్ సిటిజనులు వారితో వాదించలేక ఇబ్బందికర పరిస్థితిలో తమ గమ్యస్థానం చేరుకోవాల్సి వస్తుంది. కోదాడ బస్టాండ్ నుండి కోదాడ సూర్యాపేట, కోదాడ మిర్యాలగూడెం, కోదాడ ఖమ్మం, కోదాడ మేళ్లచెరువు రూట్లలో నిర్వహించబడుతున్న పల్లె వెలుగులు సామర్థ్యానికి మించి నడుస్తుండటంతో ముందు ఎక్క కలిగిన వారు ఆయా సీట్లను ఆక్రమించడంతో చివరిగా బస్సు ఎక్కిన వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ బస్సు సర్వీస్ లలో వీరితో పాటు గర్భిణీలు బాలింతలు నిలిచి ప్రయాణం చేస్తున్న ఎవరు కూడా వారికి సీట్లు ఇవ్వకపోవడంతో వారు సైతం రద్దీలో నిలబడి గమ్యానికి చేరుకోవాల్సిన పరిస్థితి నిత్యం నెలకొంటుంది. ఆ సర్వీస్ లోని కండక్టర్ను తమకు కేటాయించిన సీట్ల నుండి లేపవలసిందిగా కోరినప్పటికీ అది తమ విధి కాదని మీరే వారిని అడగాలని సూచిస్తున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం ఏర్పాటు కాకముందు పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ ఆక్యుపెన్సి రేటు 60 నుండి 70 శాతం ఉండగా నేడు ఈ రూట్లలో సామర్థ్యానికి మించి కొన్ని సందర్భాల్లో కనీసం నిలిచిపోవడానికి కూడా వీలు లేని పరిస్థితి నిత్య కనిపిస్తుంది. ఇప్పటికైనా దివ్యాంగులకు సీనియర్ సిటిజన్లకు కేటాయించిన సీట్లలో వారిని కూర్చొనేల ఆర్టీసీ సిబ్బంది సహకరించాలని పలువురు దివ్యాంగులు సీనియర్ సిటిజనులు అధికారులను కోరుతున్నారు.

## అన్న ప్రసాద వితరణ

*కోదాడ టౌన్ నవంబర్ 18 ప్రభాతవార్త*



స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో మంగళవారం 172వ అన్న ప్రసాద వితరణ నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ ప్రతి మంగళవారం భక్తుల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు జరిగిన కార్యక్రమంలో 400 మందికి పైగా భక్తులు పాల్గొన్నట్లు ఆలయ అధ్యక్షులు జూకురి అంజయ్య, నిర్వాహకులు హనుమంతరావు, కృష్ణమూర్తి తెలిపారు.

## పాఠశాలకు వాటర్ ట్యాంకు బహుకరణ

*చిలుకూరు, నవంబర్ 18, ప్రభాతవా*



జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి యాదగిరిగుట్ట పట్టణంలో ట్రాఫిక్ సీఐగా విధులు నిర్వహిస్తున్న చిలుకూరు గ్రామానికి చెందిన ఎలగొండ కృష్ణ తాను విద్యనభ్యసించిన పాఠశాలకు తన నాయనమ్మ ఎలగొండ రంగమ్మ జ్ఞాపకార్థం సుమారు 1000 లీటర్ల వాటర్ ట్యాంక్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి కి మంగళవారం అందజేశారు. ట్రాఫిక్ సిఐ గా ఎదిగేందుకు కృషిచేసిన ఆనాటి ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులందరూ కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏడుకొండలు, అంకిరెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

త్రిపురారం, నవంబర్ 18. ప్రభాసవార్త:



ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రోత్సహించడంలో భాగంగా ఆయా పాఠశాలల మోలిక వసతులు కల్పనకు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు అభినందనీయమని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని రూపుల మంగళవారం మండలంలోని రూప్లా తండా ప్రభుత్వ పాఠశాలలో సామాజిక కార్యకర్త ధనావత్ రవి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సన్ రే యస్ ఆధ్వర్యంలో పాఠశాలకు శుద్ధ జలాల అందించే 10000 రూపాయల విలువగల వాటర్ ఫిల్టర్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో సామాజిక స్పృహ కలిగిన యువకులు, విద్యావంతులు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థానాల్లో నిలిచి తమ సొంత గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలకు తమ వంతు సహకారం అందించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధన్ సిం గ్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లా రమణ, గ్రామస్తులు లక్మ్మానాయక్,మం గ్తా నాయక్, రఘునాయక్, లాలు నాయక్ కస్నా, వెంకట్రాం, పద్మ తదితరున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నిడమనూరు ప్రభాతవార్త నవంబర్18



మండలంలోని మార్కెట్ యార్డ్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి సహకారంతో నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ఆదేశాలతో మండలంలోని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను1,40,1500 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మహమ్మద్ జానీ పాషా, మెరుగు శ్రీనివాస్, చరక శ్రీను, యాదగిరి, కోట్ల సైదులు, కంచి పాపయ్య, లబ్ధిదారులు నల్ల గంతుల నాగమ్మ, వెంపటి కోటయ్య, గొడ్డేటి శేఖర్, జువాజి నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య నిర్మూలనకై ప్రతిజ్ఞ....

హాలియా (నాగార్జునసాగర్:) ప్రభాత వార్తనవంబర్ 18



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ,పాఠశాల ,కళాశాలలో మాదకద్రవ్య నిర్మూలన కొరకు నషా ముక్తి భారత్ అభియాన్ ప్రతిజ్ఞ అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఏ దేశానికైనా యువశక్తి మరియు సమాజం , దేశ అభివృద్ధిలో యువత శక్తి ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని , అందువల్ల గరిష్ట సంఖ్యలో యువత మాదకద్రవ్య ను నిర్మూలించాలని , సమాజం , కుటుంబం ,స్నేహితులు మాత్రమే కాకుండా మనం కూడా మాదకద్రవ్య రహిత భారతదేశాన్ని ఉండే విధంగా పాటుపడాలని , మన ఊరిని , జిల్లా , రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చుడానికి దృఢమైన నిర్ణయం తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ చింత వేణు మున్సిపల్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారులు , మహిళా సంఘాల ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వాడకం తో జీవితం అంధకారం

పెద్దవూర నవంబర్ 18 ప్రభాతవార్త

మాదకద్రవ్యాలకు, డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని వాటితో జీవితం అంధకారం అవుతుందని ఎస్ఐ వై ప్రసాద్ అన్నారు. మంగళవారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్,మత్తు పదార్థలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలతో విద్యార్థులు తప్పుదోవ పట్టడంతో వారి భవిష్యత్ కు ఆటంకం ఏర్పడుతుందని అన్నారు. విద్యార్థులు,యువత మాదకద్రవ్యాలకు బానిపై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని,గంజాయి, మత్తు పదార్థాలు తాగితే ఆరు నెలల వరకు దాని ప్రభావం శరీరంలో ఉంటుందని తెలిపారు.ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచే సత్ప్రవర్తనను అలవర్చుకొని లక్ష్యం వైపు నడవాలని సూచించారు.డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు.చాప కింద నీరులా ప్రవహిస్తున్న డ్రగ్స్ మాఫియాను అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.అనంతరం డ్రగ్స్,మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తరి రాము, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి



హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 18:

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి చట్టబద్ధత కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుగు లక్ష్మీనారాయణ, గౌరవ సలహాదారులు జవ్వాజి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ మినిస్టర్ సమావేశంలో ముఖ్యమంత్రి 42 శాతం రిజర్వేషన్లు పార్టీ తరఫున ఇస్తూ ఎన్నికలకు పోదామని నిర్ణయించిందని, విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కావాలంటే పార్లమెంటులో 9వ షెడ్యూల్లో పెట్టి చట్టబద్ధత కల్పించాల్సింది కానీ స్థానిక సంస్థలో 42 శాతం రిజర్వేషన్లు ఎన్నికలకు పోవాలంటే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 253 డి6 ఆర్టికల్ ప్రకారం రాష్ట్రానికి స్వయంప్రతి ప్రతి కలిగి ఉన్నది కాబట్టి 42శాతం ఎన్నికలకు పోవాలని లేనిచో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దె నాగరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, సింగం లక్ష్మీనారాయణ, అందం తిరుపతయ్య, బొమ్మ పాల కొండలు తదితరులు పాల్గొన్నారు.

## రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భగత్



హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 18:

హాలియా పట్టణం లక్ష్మి నరసింహ గార్డెన్లో అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన చింతల వెంకటేశ్వర్లు యాదవ్ మాధవి కుమార్తె సాయి మైత్రేయి మురళి వివాహ రిసెప్షన్ వేడుకలో నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ మంగళవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కూరాకుల అంతయ్య, మార్కెట్ మాజీ డైరెక్టర్లు సురభి రాంబాబు, ఉడుతూరి శ్రీనివాస్ రెడ్డి, పొదిల్ల శ్రీనివాస్, పిఏసిఎస్ డైరెక్టర్ బొమ్మిశెట్టి ఆంజనేయులు, రాం అంజయ్య, నడ్డి బాలరాజు యాదవ్, శాగం కోటి రెడ్డి, ఎడారి నరేష్, న్యూస్ రాజు, పంగ లక్ష్మణ్, చేగొండి కృష్ణ, దుండిగల్ శ్రీను, కిలారి కృష్ణ, రాచమళ్ళ ఆంజనేయులు, కొట్టే సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతకు అందరూ సహకరించాలి

త్రిపురారం, నవంబర్ 18. ప్రభాతవార్త:.



మితిమీరిన వేగంతో వాహనాలను ప్రమాదాలకు గురి కాకుండా అందరూ రోడ్డు భద్రత నిబంధనలుపాటించాలని ఎస్ ఐ కైగూ రినరేష్ అన్నారు. మంగళవారం వాహనాల ప్రత్యేక తని ఖీల్లో లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో 12 నెంబర్ ప్లేట్లు లేకుండా నడుపుతున్న వాహనాలు సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన అన్ని దృవ పత్రాలను వెంట తీసుకెళ్లాలని, సరైన నెంబర్ ప్లేట్లు వాహనంపై అమర్చాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులదే బాధ్యత అన్నారు. వాహన తనిఖీల్లో భాగంగా వాహనదారులు పోలీసులకు సహకరించాలన్నారు.

## కోట మైసమ్మ బ్రహ్మోత్సవాలు ముగిసాయి

నిడమనూరు ప్రభాతవా నవంబర్18

మండలంలోని ఇండ్ల కోటయ్య గూడెం గ్రామపంచాయతీలో వెలసిన కోట మైసమ్మ ఆలయంలో అమ్మవారు బ్రహ్మోత్సవాలు మూడో రోజు మంగళవారం అమ్మవారికి బోనాలు ఎత్తుకొని ఆడపడుచులు ఘనంగా నిర్వహించారు. దీపోత్సవం కన్నుల పండగ జరిగినట్లు ఈవో నవీన్ కుమార్ఆ లయ చైర్మన్ ఆంజనేయులు తెలిపారు. భక్తులు ముగింపు బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు.




## బాల్య వివాహాలు , ఫోక్స చట్టం ,శిశు విక్రయాలపై అవగాహన సదస్సు...



. హాలియా (నాగార్జునసాగర్)... ప్రభాతవార్త నవంబర్ 18

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో మంగళవారం నాడు ప్రభుత్వ కళాశాల మరియు హైస్కూల్లో భేటీ బచావో , భేటీ పడావో , నషా ముక్తి భారత్ అభియాన్ , డ్రగ్స్ ఫ్రీ ఇండియా , బాల్య వివాహాలు , ఫోక్సో చట్టం తగిన విషయాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆడపిల్లలకు గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ గురించి , హెల్ప్ లైన్ నెంబర్ 1098 ,100 , 181 పిల్లలందరూ ఈ నెంబర్లు గుర్తించుకోవాలని , శిశు విక్రయాలు అక్రమ దత్తత గురించి వివరించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు వెంకయ్యమ్మ , గౌస్య , శశికళ , కళాశాల పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు సుదర్శనమ్మ , శారదా దేవి ,ఉమాదేవి ,రాజేశ్వరి , ప్రియాంక , విద్యార్థులు పాల్గొన్నారు.

## చెస్ పోటీలకు ఆకాంక్ష విద్యార్థి ఎంపిక

హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 18:



నల్గొండలో జరిగిన అండర్ 19 విభాగంలో రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఆకాంక్ష విద్యార్థి ముజ్జా హర్షిత్ కుమార్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోదాల రవీందర్ తెలిపారు. ఎంపికైన విద్యార్థి ఈనెల 18,19 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన హర్షిత్ కుమార్ ను పాఠశాల కరస్పాండెంట్ మేడిపల్లి మోహన్ రావు, డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు, తడకమళ్ల శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపల్ కరీం, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్ యాదవ్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు

## కల్లుగీత కార్మిక సంఘం మహాసభను జయప్రదం చేయాలి



హాలియా, ప్రభాత వార్త, నవంబర్ 18:

ఈనెల 28వ తేదీన సూర్యాపేటలో జరుగు నాలుగో మహాసభను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వేముల కొండ పుల్లయ్య పిలుపునిచ్చారు. మంగళవారం హాలియాలో మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలక ప్రభుత్వము గీత కార్మికులకు గతంలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను అమలు పరచాలని ప్రతి గీత కార్మికునికి 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికునికి 4000 పెన్షన్ ఇవ్వాలని, 560 జీవ ప్రకారం ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఈ మహాసభకు ఇంటికో మనిషి ఊరుకో బండి కదలాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి కార్యదర్శి కాట్నం పరమేష్, కట్నం సైదులు, ఉపాధ్యక్షుడు కాసాని సత్తయ్య, తిరుమలగిరి సాగర్ మండల కార్యదర్శి దేవరకొండ లింగమయ్య, కాసాని జానయ్య, శ్రీశైలం, పావనుగుండ్ల సైదులు, వడ్డగోని వెంకన్న, పందుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ మార్నింగ్ వాక్..

**.మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్**

*చండూరు18నవంబర్, ప్రభాతవార్త:* సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచన మేరకు మంగళవారం ఉదయం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ నాయకులు 1,6,7,8,10 వార్డులోని సీసీ రోడ్డులు , డ్రైనేజ్ సమస్యలతోపాటు ఇతర



సమస్యల గురించి తెలుసుకొని పరిష్కరించుటకు ప్రతి గల్లి టు గలి తిరిగి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా ప్రతి సమస్య త్వరితగతిన పూర్తి చేస్తామని వార్డు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ కమిషనర్ ఎల్. మల్లేశం, కార్యాలయ సిబ్బంది ప్రతి సమస్యను రికార్డు చేసుకున్నట్లు .ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్, అంగడిపేట మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం , కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకోజు బ్రహ్మం, కారింగు రామ్మూర్తి , గండూరి జనార్ధన్, కల్లెట్ల మారయ్య, బెల్లంకొండ శేకర్, మాస కృష్ణ, ధోటి శివ, ఖలీల్, మొగుదాల్ల శేఖర్, రావిరాల రాజు, సంకోజు మహేష్ తదితరులు పాల్గొన్నారు ..

# రాజ్యాంగ హక్కులను కాల రాస్తున్న బిజెపి ప్రభుత్వం....

*కొండమల్లేపల్లి, 18 నవంబర్, ప్రభాతవార్త:* భారత రాజ్యాంగ హక్కులను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తున్న దని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాల నరసింహ, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం లు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరంల ముగింపు ఉత్సవాల సందర్భంగా చేపట్టిన ప్రచార జాత మంగళవారం కొండమల్లెపల్లి కి చేరుకుంది .ఈ ప్రచార జాతకు దేవరకొండ రోడ్డులో మటిల్డా పాఠశాల సమీపంలో సీపీఐ మండల నాయకులు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుండి భారీ ర్యాలీతో చౌరస్తా కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ..ఏం బాల నరసింహ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం లు మాట్లాడుతూ 100 సంవత్సరాల సీపీఐ చరిత్రలో బడుగు ,బలహీన వర్గాల కోసం ఎన్నో రాజీ లేని పోరాటాలు చేసిందని అన్నారు. ప్రజల ఎజెండానే సీపీఐ ఎజెండాగా ప్రజల పక్షాన సీపీఐ ఎల్లప్పుడు



పోరాడుతున్నదని అన్నారు. బీజేపీ ఏ రోజు కూడా దేశం కోసం పోరాడలేదు అని, ఏ ఒక్క నాయకుడు కూడా ఒక్క రోజు జైలు కు వెళ్లలేదు కానీ, దేశభక్తి పేరుతో ఓట్లు అడుగుతారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం లో రైతు ఆత్మహత్యలు పెరిగాయన్నారు. కార్మికుల హక్కుల ను నిర్వీర్యం చేసి హమాలిల, రిక్షా కార్మికులకు తిండి కూడా లేకుండ చేసిందని అన్నారు. తెల్లారేసరికి పార్టీలు మారే నాయకులున్న ప్రస్తుత రోజుల్లో సీపీఐ కార్యకర్తలు పార్టీలు మారకుండా నిరాడంబరంగా సమ సమాజస్థాపన కోసం, భూమి కోసం, భుక్తి కోసం అసమానతలు లేని సమాజం కొసం పోరాడుతున్నారని అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల కు కొమ్ము కాస్తూ , పేదవారిని నిరు పేదలుగా మారుస్తున్నదని విమర్శించారు. డిసెంబర్26 న ఖమ్మం లో లక్షలాది మంది తో జరగబోయే భారీ బహిరంగంగా సభకు సీపీఐ నాయకులు ,కార్యకర్తలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ..గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ అంజయ్య నాయక్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తూమ్ బుచ్చిరెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్,జిల్లా జిల్లా అధ్యక్షుడు వి ఆంజనేయులు, జగన్, మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి, సహాయ కార్యదర్శి శేఖరాచారి, జయరాములు, సుదర్శన్ రెడ్డి, ఏ ఐ టియూ సి జిల్లా అధ్యక్షుడు రామస్వామి, కళ్ళుచరణ్ రెడ్డి, సోంల నాయక్, హమాలి కార్మికులు, వెంకటయ్య సొప్ప సీపీఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న డివైడర్ను పరిశీలించిన ఎస్పీ మోనిక

*కొండమల్లేపల్లి, 18 నవంబర్, ప్రభాతవార్త:* రహదారులపై ప్రమాదకరంగా ఉన్నటువంటి స్థలాల వద్ద ప్రమాదాలు జరగకుండా అధికారులు ప్రమాద సూచిక బోర్డులు, రేడియం స్టిక్కర్ బోర్డులను, ఏర్పాటుచేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఏ ఎస్ పి మోనిక అన్నారు. మంగళవారం ఆమె నేషనల్ హైవే ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పట్టణంలోని స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద ప్రమాదకరంగా ఉన్నటువంటి రింగ్ డివైడర్, ఆయారోట్లలో ఉన్నటువంటి రహదారుల



మూలమలుపులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చౌరస్తా సెంటర్ రహదారిపై రోడ్డు పరిమాణం కంటే ఎక్కువ పరిమాణంలో రింగు డివైడర్ ఉండటం వలన తరచూ వాహనాలు ప్రమాదాలకు గురి అవుతున్నాయని, దీనివలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని డివైడర్ పరిమాణాన్ని తగ్గించి సూచిక బోర్డులను ,రేడియం స్టిక్కర్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె వెంట నేషనల్ హైవే ఏ ఈ సుష్మ ఆర్ అండ్ బి డి ఏ ఈ. శ్రీనివాస్, డి టి ఆర్ బి సి ఐ ఆంజనేయులు నేషనల్ హైవే ఆర్ అండ్ బి అధికారులు అజ్మీర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆఫ్టర్ స్కూల్ చిల్డ్రన్స్ డే వేడుకలు



*గట్టుప్పల్ (మర్రిగూడ) ప్రభాతవార్త నవంబర్ 18* నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం కుదభక్షపల్లి గ్రామంలో బెతెల్ సంస్థ ఆధ్వర్యంలో ఆఫ్టర్ స్కూల్ చిల్డ్రన్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చిన్నారులతో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన మర్రిగూడ మండల తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ కేక్ కట్ చేసి వేడుకలకు శ్రీకారం చుట్టారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ,"మీరు బాగా చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నేను కోరుకుంటున్నాను. మీ చదువులకు, మీ అభివృద్ధికి ఎల్లప్పుడూ నా అండ, నా సహకారం



ఉంటాయి. ఎందుకంటే నేటి చిన్నారులే రేపటి పౌరులు. అందువల్ల ప్రతి విద్యార్థి మంచి భవిష్యత్తు కోసం కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. అలాగే ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు బెతెల్ సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు. పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ అందజేయగా, బెతెల్ సమస్త ఆధ్వర్యంలో విద్యార్థులకు వాటర్ బాటిళ్లను కూడా పంపిణీ చేశారు. ఫోక్ సింగర్ మనసు పాట మహేష్ యువత డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల బారి నుంచి దూరంగా ఉండి సత్కార్యాలు, మంచి భవిష్యత్తు వైపు ప్రయాణిం చాలనే సందేశంతో స్వరాన్నందించారు. కార్యక్రమ విజయవంతానికి రామలింగ చారి, మహేందర్, సురేష్ తదితరులు విలువైన సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో బూడిద కృష్ణ, టీచర్లు జ్యోతి, పుష్పలత, రాణి, విద్యార్థులు, విద్యార్థినులు, గ్రామస్తులు పాల్గొని చిల్డ్రన్స్ డే వేడుకలను మరింత ప్రభావవంతంగా నిర్వహించారు




## బేటి బచావో ...బేటి పడావో .....



*చండూరు 18,నవంబర్, ప్రభాతవార్త:* చండూరు మున్సిపాలిటీ లో గల కేజీబీవీ, సన్ షైన్ పాఠశాలలో బేటి బచావో!! బేటి పడావో కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఐ సిడీఎస్ ఎ సి డి పి ఓ వెంకటమ్మ మాట్లాడుతూ బాల్యవివాహాల గురించి, అక్రమ రవాణ , దత్తత, ఫోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు . ఐసిపిఎస్ రాము మాట్లాడుతూ పిల్లల అక్రమ దత్తత గురించి, ఫోక్స్ చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ యాదమ్మ , కేజీబీవీ ఎస్ ఓ మంజుల , సన్ షైన్ పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న , పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు సునీత , కేదారి, జగదీశ్వరి, సునీత, మునిషా బేగం, హస్మా బేగం, విజయనిర్మల పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి 50 కేజీ ల బియ్యం అందజేత



*చండూరు రూరల్ 18 నవంబర్,ప్రభాతవార్త:* చండూరు మండలంలోగల నెర్మట గ్రామంలో భజన కళాకారుడు గాదగొని చంద్రయ్య ఎంతో మంది గ్రామంలో మరణించిన వారికి రాత్రి మొత్తం భజన చేసి అలరించే వారు. కాగా కళాకారుడైన చంద్రయ్య మరణించగా, అతడిది నిరుపేద కుటుంబంగా గుర్తించిన గ్రామస్థులు నారపాక ఆంజనేయులు, శంకర్, నారపాక మహేష్ ఈ.ఎల్.వి ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ కి విషయం తెలపగా స్పందించిన ఆయన ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం తక్షణ సహాయంగా చంద్రయ్య కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ మాట్లాడుతూ ఈ.ఎల్.వి ఫౌండేషన్ పేద ప్రజల కోసమేనని, ఆరోగ్యం, విద్య, ఉద్యోగ ఉపాధి ఫౌండేషన్ లక్ష్యం అని అన్నారు .పేద ప్రజలకు ఫౌండేషన్ అండగా ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారపాక శేఖర్, రవితేజ, రాంబాబు, నాగిళ్ళ దశరథ, నాగిళ్ళ లక్ష్మణ్, గాధ గోని వెంకన్న, గాదగొని నర్సింహా, మండల బారతమ్మ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర పాలకూడైనా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు.

*భువనగిరి రూరల్ (యాదగిరిగుట్ట,) నవంబర్ 18,ప్రభాతవార్త:* యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో మంగళవారం క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణు పుష్కరిణి ఆవరణలో గల ఆంజనేయ స్వామికి అర్చకులు మన్య సూక్త పారాయణముతో అభిషేకం నిర్వహించారు. సింధూరంతో అలంకరించిన స్వామివారికి వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో అలంకరించి నాగవల్లి దలార్చన నిర్వహించారు. ఇట్టి ఆకు పూజలో భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామి వారి రోజు ఆదాయంలో భాగంగా మంగళవారం 35లక్షల 26వేల 329రూపాయలు వచ్చినట్టు దేవస్థాన అధికారులు తెలిపారు.

# నకిరేకల్ మున్సిపాలిటీలో దశల వారిగా మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

**నకిరేకల్ మున్సిపాలిటీలో 15. 16.0 6 వార్డులో సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం**

**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 18** (మంగళవారం) నాడు నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 06,15,16 వ వార్డు లో నూతనంగా నిర్మించనున్న సి. సి రోడ్లు !! డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ : ఈ రోజు 15,16,06.... వ వార్డుల్లో సిసి రోడ్డు !! డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.. నకిరేకల్ మున్సిపాలిటీలో దశల వారిగా డ్రైనేజీ వ్యవస్థ సమస్యలనీ పరిష్కారం చేస్తాం..ఆరు కోట్ల తో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తాను...గత పార్టీ 10 సంవత్సరాల పాలనలో పేద వారికి అన్యాయం చేశారు ధ్వంసం అయిన రాష్ట్రాన్ని ఈ రెండేళ్ల పాలనతో అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తున్న



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ చౌ గోని రజిత శ్రీనివాస్ మున్సిపాలిటీ కమిషనర్. రంజిత్ కుమార్ స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు దివీస్ తోడ్పాటు ప్రశంసనీయం

**ఏపూర్, పేరేపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు**




**చిట్యాల రూరల్, నవంబర్ 18, ప్రభాతవార్త :** ప్రభుత్వ బడుల్లో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు దివీస్ పరిశ్రమ అందిస్తున్న తోడ్పాటు ప్రశంసనీయమని ప్రధానోపాధ్యాయులు బండ మోహన్ రెడ్డి, పాండు అన్నారు. చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, పేరేపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమోన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం మంగళవారం దివీస్ లేబరోటరీస్



లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు డాక్టర్ జయంత్ కుమార్, డాక్టర్ నరేష్ లు 170 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. అవసరమైన విద్యార్థులకు మందులను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలకు సైన్స్ ల్యాబ్ పరికరాలను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యాభివృద్ధికే కాకుండా ఆరోగ్య పరిరక్షణకు దివీస్ పరిశ్రమ ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ప్రతిఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో దివీస్ పరిశ్రమ ప్రతినిధులు ఎస్. సాయికృష్ణ, గుత్తా వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు వి.కృష్ణ, బొడిగె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నారుమళ్లను రక్షించుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలి

**జిల్లా వ్యవసాయ అధికారి పి. శ్రవణ్‌కుమార్**





**చిట్యాల రూరల్, నవంబర్ 18, ప్రభాతవార్త :** యాసంగి సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో చలి ప్రభావం నుంచి నారుమళ్లను రక్షించుకునేందుకు రైతులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి పి. శ్రవణ్‌కుమార్ సూచించారు. మంగళవారం చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో రైతు గోపగోని కవిత కృష్ణయ్య సేంద్రీయ పద్ధతిలో సాగు చేస్తున్న కూరగాయల పంటలతో పాటు పలువురు రైతుల వరి పంటలను ఆయన పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గినప్పుడు నారుమడిపై చలి తీవ్ర ప్రభావం చూపి నారు ఎర్రబడడం, ఎదుగుదల తగ్గడం, పంటకాలం పెరగడం, జింక్ లోప లక్షణాలు మరింతగా కనిపించే అవకాశం ఉన్నందున లీటరు నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్ కలిపిన ద్రావణాన్ని పిచికారీ చేయాలని సూచించారు. చలి నివారణకు నారుమడిపై వెదురు కర్రలతో ఊతం ఇచ్చి, సాయంత్రం వేళ పలుచని పాలిథిన్ షీట్ లేదా ఖాళీ ఎరువుల సంచులతో తయారు చేసిన పట్టాలతో కప్పి ఉంచాలని, మరుసటి రోజు ఉదయాన్నే వాటిని తప్పనిసరిగా తొలగించాలని సూచించారు. అలాగే రాత్రివేళల్లో నారుమళ్లలో నీటిని నిండుగా ఉంచి, తెల్లవారుజామున ఆ నీటిని తీసివేసి కొత్త నీటిని పెట్టుకోవాలని రైతులకు సూచించారు. సహజ పద్ధతులలో పంటలను సాగు చేసే రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని, సమాజ ఆరోగ్య పరిరక్షణలో ఆర్గానిక్ వ్యవసాయం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఆర్గానిక్ రైతులు సంఘాలు ఏర్పాటు చేసుకుని సాగు చేస్తే, ప్రభుత్వం మరింత ఎక్కువ సబ్సిడీలు, ఆర్థిక ప్రోత్సాహకాలు అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పగిడిమర్రి గిరిబాబు, ఏఈవో వీణకుమారి, రైతులు బొడిగె సైదులు, కంకల వీరస్వామి, జవాజి శంకరయ్య పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు బానిస కావొద్దు

**శాలిగౌరారం సిఐ కొండల్ రెడ్డి**

కట్టంగూర్, నవంబర్ 18, ప్రభాతవార్త విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిస కావొద్దని శాలిగౌరారం సీఐ కొండల్ రెడ్డి అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలన పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసులు డ్రగ్స్ నిర్మూలించాలని కోరుతూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సీఐ కొండల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు ఆకర్షితులు కావద్దని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మునుగోటి రవిందర్, ఉపాధ్యాయులు ఆంథోని, శ్రీనివాస్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది శంకర్ తదితరులు ఉన్నారు.






# బీసీ యువజన సంఘం మండల అధ్యక్షునిగాది గోజు వెంకటాచారి

**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 18**



ఈరోజు నకిరేకల్ పట్టణంలో బీసీ యువజన సంఘం నకిరేకల్ మండల సమావేశంలో నకిరేకల్ మండల చందుపట్ల గ్రామానికి చెందిన దిగోజు వెంకటాచారి ని బిసి యువజన సంఘం నకిరేకల్ మండల అధ్యక్షునిగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ నియామక పత్రం అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ తిరుగుడు రవి యాదవ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నకరికల్లు నియోజవర్గ అధ్యక్షులు మేడిపల్లి సైదులు బీసీ యువజన సంఘం నకరికల్లు నియోజవర్గ అధ్యక్షులు గోగీకార్ పరమేష్ మరియు బీసీ స్టూడెంట్ అసోసియేషన్ నకిరేకల్ నియోజవర్గ అధ్యక్షులు నితిన్ మహేంద్ర మరియు నకిరేకల్ పట్టణ బిసి యువజన సంఘం అధ్యక్షులు వేమవరపు ప్రవీణ్ మరియు నకరికల్ బ్రహ్మంగారి గుడి చైర్మన్ మోపూరి చంద్రమౌళి గడగోజు నరసింహా చారి బసవోజు నాగ చారి ర రమేష్ రవీంద్ర మహేంద్ర చారి నరేష్ నాగరాజు శేఖర్ మరియు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొని ఈ యొక్క బీసీ యువజన సంఘం మండల కమిటీ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది..

# జూనియర్ జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలకు గ్రీన్ గ్రోవ్ విద్యార్థులు ఎంపిక

**చిట్యాల, నవంబర్ 18, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ లోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో కు చెందిన రాధారపు భవ్య శ్రీ , స్టాండ్ బై లో పోకల ప్రీతి జెస్సి, రాష్ట్రస్థాయి త్రో బాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు. హైదరాబాద్ లో జరిగిన పోటీలలో ఎంపికైన విద్యార్థులు డిసెంబర్ 5 నుంచి 7 వరకు మహారాష్ట్ర లోని బాద్లాపూర్ లో జరిగే 35 వ జూనియర్ జాతీయస్థాయి త్రో బాల్ పోటీల లో పాల్గొన నున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల సామాజిక స్ఫూర్తిని కలిగిస్తాయని , ఆటల వల్ల శరీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోలా గోవర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ ప్రభాతవార్త నవంబర్ 18** నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు..నషా ముక్త్ భారత్ అభియాన్ ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్ సూచనల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో మత్తు రహిత సమాజ నిర్మాణం కొరకు అన్ని విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల వినియోగంపై వల్ల జరిగే నష్టాలు, పరిణా మాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చట్టపరమైన చర్యలపై పెద్ద ఎత్తున విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులతో మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియశిలా భాగస్వామి అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని,డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తాను అని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ లు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మత్తుపదార్థాల వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని, యువతలో మత్తు నిరోధక సంకల్పాన్ని పెంపొందించేందుకు ఇది ఒక మహత్తర యజ్ఞం అని పేర్కొన్నారు. జిల్లా పోలీస్ శాఖ తరపున అనేక అవగాహన కార్యక్రమాలు, కౌన్సిలింగ్ లు, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. సమాజంలో మత్తు రహిత వాతావరణం నెలకొల్పడంలో ప్రతి విద్యార్థి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సురకైన,పాత్ర పోషించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# ఆరోగ్య భీమా ప్రతి ఒక్కరి జీవితానికి ధీమానిస్తుంది

## హెచ్డిఎఫ్సి ,యాక్సిస్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో హోం గార్డ్ సిబ్బందికి ఆరోగ్య భీమాపై అవగాహన కార్యక్రమం .






నల్గొండ ప్రభాతవార్త నవంబర్ 18.హోం గార్డ్ సిబ్బంది ఆరోగ్య,ప్రమాద బీమా దృష్ట్యా ఏదైన అనారోగ్య సమస్య ఏర్పడితే విధి నిర్వహణలో అనుకోని సంఘటనలో ప్రమాదం జరిగేతే వారి కుటుంబానికి ఆర్థిక బీమా,ఆరోగ్య బీమాకు సంబందించి జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్ సూచలన మేరకు హెచ్.డి.ఎఫ్.డి, యాక్సిస్ బ్యాంక్ వారి ఆధ్వర్యయంలో అడిషనల్ యస్పి సమక్షంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో హోం గార్డ్ సిబ్బందికి ఆరోగ్య, ప్రమాద బీమా సౌకర్యల పైన అవగాహనా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంబంధిత బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ హెచ్డిఎఫ్సి యాక్సిస్ బ్యాంకులలో ఖాతా కలిగిన సిబ్బంది ప్రతి సంవత్సరానికి 11650 రూపాయలు ఆరోగ్య బీమా ప్రీమియం చెల్లిస్తే కుటుంబంలోని నలుగురు( భార్య ఇద్దరు పిల్లలకు)33 లక్షల వరకు ఆరోగ్య భీమా వర్తిస్తుందని తెలిపారు.అలాగే హెచ్డిఎఫ్సి,యాక్సస్ బ్యాంకులలో శాలరీ అకౌంట్ కలిగి ఉండి ప్రతి నెల డెబిట్ కార్డు వినియోగిస్తే అనుకోని సంఘటనలో ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకి 30 లక్షల వరకు ఆర్ధిక భీమా వర్తిస్తున్నదని తెలిపారు.ఈ సందర్భంగా అడిషనల్ యస్పి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆరోగ్య బీమా అనేది ప్రతి ఒక్కరికి ఎంతో అవసరం అని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పైన దృష్టి సరించాలని ఏదైనా అనుకోని ఆరోగ్య సమస్యవస్తే ఇలాంటి బీమాలు ఎంతో దోహదపడుతాయన్ని తెలిపారు. అలాగే ఆర్థిక భద్రత పైన దృష్టి సరించాలని, సులువుగా లోన్ ఇస్తామని ఆశ చూపే యాప్ లలో లోన్లు తీసుకోవడం వల్ల అదిక వడ్డీలు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తారని, అలాంటి యాప్ లలో లోన్లు తీసుకోని ఇబ్బందులకు గురి కాకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరు ఇలాంటి బీమాలు ఎంచుకోవడం వళ్ల మీరు మీ పైన ఆధారపడిన కుటుంభం సభ్యులకు ధీమా కలిగి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్పి రమేష్,ఏ.ఆర్ డియస్పి శ్రీనివాసులు,హోం గార్డ్ ఆర్.ఐ శ్రీను, హెచ్డిఎఫ్సి బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ, యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఇన్సూరెన్స్ అధికారులు,హోం గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తాం



1కోటి 80 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ గారుదేవరకొండ (పెద్ద అడిశర్లపల్లి)18 నవంబర్ ప్రభాతవార్త:అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు, మంగళవారం నాడు దేవరకొండలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో సీఎం రిలీఫ్ ఫండ్, షాది ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా 250 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 1 కోటి 18 లక్షల రూపాయల చెక్కులు, అలాగే షాది ముబారక్, కళ్యాణలక్ష్మి పథకాల కింద రూ. 75 లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ గారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిర్బంధంగా చేరాలనే దృష్టితో ప్రజల కోసం ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, విద్యా-ఆరోగ్య పథకాల అమలు ప్రతీ రంగంలో ప్రభుత్వం స్పష్టమైన దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.అదేవిధంగా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికార యంత్రాంగం మరింత చురుకుతనంతో వ్యవహరించాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంఆర్వోలు హనుమంతు శ్రీనివాస్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, జయశ్రీ, హర్షద్ మహమూద్, ప్రశాంత్, మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పగిడిమర్రి ప్రభావతి మృతి బాధాకరం

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ (పెద్ద అడిశర్లపల్లి)18 నవంబర్ ప్రభాతవార్త:** దేవరకొండ పట్టణానికి చెందిన ఎయంసి డైరెక్టర్ పగిడిమర్రి రఘురాములు యొక్క తల్లి మృతి చెందిన సంఘటన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలుసుకొని వారి స్వగృహానికి వచ్చి భౌతిక కాయానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు,వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, దేవరకొండ పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# మిల్లర్ల దోపిడీని అరికట్టాలి

## నిబంధనలు పాటించని రైస్ మిల్లులను సీజ్ చేయాలి



**నవంబర్ 18 ప్రభాత వార్త తిప్పర్తి** నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న రైస్ మిలర్స్ పై చర్యలు తీసుకోవాలని, రైతులను మోసం చేసే మిల్లులను సీజ్ చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ.ఐ.కె.యం.యస్) జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి లు అన్నారు. తిప్పర్తి మండలం ఎర్రగడ్డ గూడెం గ్రామంలో ఐకేపీ సెంటర్ ను పరిశీలించారు. ఐకేపీ సెంటర్ లో కంటా వేసిన దాన్యాన్ని మిల్లర్లు రోజుల తరబడి లారీలకు ఎక్కించకుండా లారీకి 10 కింటాల దాన్యం తరుగు తెస్తేనే కొనుగోలు చేస్తామని చిట్యాల కు చెందిన రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురించేస్తున్నారని అన్నారు. రైతులు కష్టపడి పండించిన పంటను అమ్ముకోలేక రోజుల తరబడి కల్లాల వద్ద ఉంచలేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఒక వైపు తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులు చెప్తున్నప్పటికి మిలర్స్ ప్రభుత్వ నిబంధనలు గాలికొదిలి ఇష్టానుసారం దోపిడీ చేస్తున్నారని అన్నారు. మ్యాచర్ ఉన్న దాన్యానికి కూడా బస్తాకు రెండు కేజీలు అదనంగా తీస్తున్నారని పేర్కొన్నారు. నల్లగొండ, చిట్యాల, తిప్పర్తి, మిర్యాలగూడ, మునుగోడు ప్రాంతాల్లోని మిలర్స్ అక్రమాలపై జిల్లా అధికార యంత్రాంగం స్పందించి చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బీరెడ్డి సత్తిరెడ్డి, జిల్లా కోశాధికారి గజ్జి రవి, నాయకులు పుట్ట సత్తయ్య, ఏనుగు సత్తిరెడ్డి, ఐ యఫ్ టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నగేష్, నాయకులు మామిడి ప్రవీణ్ స్థానిక రైతులు మందడి భూపాల్, నంద్యాల పెద్దులు, గడ్డమళ్ళ రాములు తదితరులు పాల్గొన్నారు

# బొట్టుగూడ హైస్కూల్లో మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ



**నల్గొండ టౌన్ నవంబర్ 18, ప్రభాతవార్త:** ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని కోమటిరెడ్డి ప్రతీక్ బొట్టుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల వినియోగంపై వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఇన్చార్జి హెచ్ఎం వై. శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.విద్యార్థులను ఉద్దేశించి ఇన్చార్జి హెచ్ఎం శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వల్ల విద్యార్థులు, యువత ఆరోగ్యాన్ని పాడు చేసుకోవడమే కాకుండా బంగారు భవిష్యత్తును అధోగతి పాలు చేసుకుంటున్నారని తెలియజేస్తూ సమాజంలోని ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలపై వ్యతిరేకంగా గళ మెత్తాలని సూచించారు. అనంతరం విద్యార్థులచే మాదకద్రవ్యాలపై వ్యతిరేక నినాదాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు ఫిజికల్ డైరెక్టర్ బొమ్మపాల గిరిబాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, పాల్గొని మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞతో పాటు విద్యార్థులచే నినాదాలు చేయించారు.

# భువనగిరి వార్త

## మాదకద్రవ్యాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

స్థానిక సీఐ వెంకటేశ్వర్లు

*రామన్నపేట, నవంబర్ 18 ప్రభాతవార్త*

మాదకద్రవ్యాల పట్ల విద్యార్థులు యువకులు అవగాహన కలిగి ఉండాలని స్థానిక సీ.ఐ ఎన్. వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం నిషా ముక్త భారత్ అభియాన్ లో భాగంగా పట్టణంలో ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో స్థానిక తాసిల్దార్ లాల్ బహుదూర్ తో కలిసి వారు మాట్లాడుతూ యువత డ్రగ్స్ సేవించడం వల్ల మానసికంగా, శారీరకంగా చాలా దుష్ప్రయోజనాలు ఎదురవుతాయని



తెలిపారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై డి .నాగరాజు, ఎం.పీ.డీ.వో రాములు, వలిగొండ, అడ్డగూడూరు ఎస్సైలు యుగంధర్, వెంకటరెడ్డి జూనియర్ కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు

## కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ లో గుర్తింపు ఉంటుంది

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

*భువనగిరి రూరల్ నవంబర్ 18 ప్రభాతవార్త*

: కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని మునుగోడు శాసనసభ్యులు, భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం వలిగొండలో ప్రైవేట్ కార్యక్రమానికి వెళ్తుండగా మార్గమధ్యలో భువనగిరి పట్టణ నల్లగొండ రోడ్డులో పీసీసీ ప్రధాన కార్యదర్శి పొత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులను ఏనాటికి మరువలేనని మొదటగా పార్లమెంట్ సభ్యులుగా నన్ను ఆదరించి గౌరవించి ఎన్నో త్యాగాల చేసి పార్టీ కోసం నిలబడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులకు రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీలో



సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, ఈరపాక నరసింహ, పడిగెల ప్రదీప్ నక్కల ఆదినారాయణ యాదవ్, పిట్టల బాలరాజ్, నాగారం శంకర్, ఏడు మేకల మహేష్ యాదవ్, ఎండి, వాజిద్, ఉపేందర్ చారి, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గ్యాస్ చిన్న, బింగి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ద్యైద రవీందర్

*రామన్నపేట, నవంబర్ 18 ప్రభాతవార్త*



మండలంలోని తుర్కపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పెసర జాన్ రెడ్డి మాతృమూర్తి అయిన పెసర అండమ్మ ఇటీవల మృతి చెందడంతో మంగళవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ద్యైద రవీందర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అండమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేశారు. వెంట యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్, చిట్టి మల్ల కుమార్, వెంకటాచారి, మల్లయ్య, మచ్చ గిరి, నరసింహ, మల్లారెడ్డి, ప్రశాంత్, రవి, నవీన్, లింగయ్య సత్తయ్య, నాగయ్య తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ దంపతులు ప్రత్యేక పూజలు

28వ రోజుకు చేరిన అయ్యప్ప అన్నదానం

*మిర్యాలగూడ నవంబర్ 18 ప్రభాతవా*



మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో స్వాములకు నిర్వహిస్తున్న మహా అన్నప్రాసన వితరణ కార్యక్రమం మంగళవారం నాటికి 28వ రోజుకు చేరుకుంది. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. వ్యాపార, సామాజికవేత్త



గుడిపాటి నవీన్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారి సేవలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వాములతో కలిసి అన్నప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా బిఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపడుతున్నామని బ్రదర్స్ తెలిపారు. ప్రతిరోజు సుమారు 3,500 మంది అయ్యప్ప స్వామి, ఆంజనేయ స్వామి, శివ స్వామి భక్తులు ఈ మహా అన్నప్రసాధ వితరణలో పాల్గొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, 25 వార్డు ఇంచార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రేపటి గ్రీవెన్స్ యధావిధిగా కొనసాగింపు

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*



జిల్లాలో గురువారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్ ఉద్యోగవాణి కార్యక్రమంయథాతథంగా కొనసా గుతుందని జిల్లా కలెక్టర్ హను మంతరావు నేడొక ప్రకటనలోతెలిపారు. కలెక్టరేట్‌లో 20.11.2025(గురువారం)న నిర్వహించబడుతున్నగ్రీవెన్స్, ఉద్యోగవాణి కార్యక్రమంలో ప్రజలు, ఉద్యోగుల నుంచి వారి సమస్యలపై దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రజలు తాము ప్రతిపాదించాలనుకునే సమస్యలు, ఫిర్యాదులను కలెక్టరేట్‌కు వచ్చి సమర్పించుకోవచ్చునని కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.

## కార్తీక వనభోజనాలు

*చౌటుప్పల్, నవంబర్ 18 ప్రభాతవా*



టుప్పల్ పట్టణంలోని తంగెడువనంలో కార్తీకమాస వనభోజన కార్యక్రమంను మంగళవారం కన్నుల పండుగగా నిర్వహించారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ వెన్ రెడ్డి సంధ్య రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్తీక వనభోజనం హైందవ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని, అన్ని కులాల్లో సుఖసంతోషాలు ఆయు ఆరోగ్యాలు విరుజిల్లాలని వెన్ రెడ్డి సంధ్య ఆకాంక్షి ంచారు. ఈ వనభోజన కార్యక్రమంలో గ్లోబల్ ఫ్యామిలీ ప్రతినిధులు డా.ఉజ్జిని మంజుల, బొబ్బిళ్ళ సంధ్య, పోలోజు శ్రీలత, సింగిరెడ్డి రజిత, వెల్తూరి రజిత, సుర్వి మంజుల, సువర్ణ లక్ష్మి ్మ, మామిడి వెంకటమ్మ తదితరులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్కీ డిప్, లాటరీ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఇన్‌స్పెక్టర్ మన్మధకుమార్

*చౌటుప్పల్, నవంబర్ 18 ప్రభాతవార్త*



లక్కీ డిప్, లాటరీ, చీటి డ్రా పేర్లతో జరుగుతున్న మోసపూరిత కార్యకలాపాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ ఇన్‌స్పెక్టర్ జి మన్మధ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన వ ాట్లాడుతూ కొంత మొత్తంలో డబ్బు చెల్లిస్తే ప్లాట్లు, బైకులు, విలువైన వస్తువులు, పెద్ద మొత్తంలో నగదు గెలుచ ుకోవచ్చని ఆకర్షణీయ ప్రకటనలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టడం చట్టరీత్యా నేరమని, పౌరులను మోసం చేస్తూ చట్ట వ్యతిరేకంగా లాటరీలు, లక్కీ డిప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు. ఇటువంటి మోసపూరిత ప్రచారాలను నమ్మవద్దని, అనుమానాస్పద కార్యకలాపాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు.

## ఎంపీడీవో ఝాన్సీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు

*జాజిరెడ్డిగూడెం నవంబర్18 (ప్రభాతవార్త)*



జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపహాడ్ ప్రాంతంలో ఎంపీడీవో ఝాన్సీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును దెబ్బతీస్తాయని, వాటిని పూర్తిగా దూరం పెట్టాలని సూచించారు. అలాగే వయోవృద్ధులతో సమావేశం నిర్వహించి, వారి హక్కులు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. వృద్ధుల సమస్యలను వినిపించి, త్వరిత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు.

# టెట్ నుంచి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి

**బంజారా ఉద్యోగుల సంఘం**

*మిర్యాలగూడ, నవంబర్ 18 ప్రభాతవార్త*

సమాచార హక్కు చట్టం రాకముందు నుండి ఉపాధ్యాయు లుగా పనిచేస్తున్న వారిని టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ నాయక్ కోరారు. మంగళవారం స్థానికంగా అయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళ తరబడి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారు ప్రస్తుత రిటైర్మెంట్ సమయంలో టెట్ పాస్ కావాలనే నిబంధన విధించడం సరైనది కాదన్నారు. విద్యాశాఖలో మారుతున్న పరిస్థితుల అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం,విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఉపాధ్యాయులకు సూచించడం సరైంది అయినప్పటికీ టెట్ అమలులోకి వచ్చినప్పటి నుండి టెట్ తప్పనిసరి చేయాలని సూచించారు. టెట్ తప్పనిసరి అని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్సీటిఈ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. 2012 తర్వాత ఎంపికైన ఉపాధ్యాయులందరూ టెట్ పరీక్ష పాస్ అయి ఉన్నారని, ఆర్టీఈ యాక్ట్ అమల్లోకి రాకముందు ఉన్న ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని సూచించారు. ఈ మేరకు ఈనెల 19న న్యూఢిల్లీలో జరగనున్న ఎన్సిటిఈ సమావేశంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకొని ప్రకటించాలని కోరారు. కేంద్ర విద్యా శాఖ తెలంగాణ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లి పార్లమెంటులో చట్టం చేసి టేట్ నుండి మినహాయింపు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు మక్లనాయక్,, శ్రీను నాయక్, లాలు నాయక్ సైదా నాయక్, జామ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార జాతను విజయవంతం చేయాలి

*మిర్యాలగూడ, నవంబర్ 18 ప్రభాతవార్త*



భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 15 నుండి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల నరసింహ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంల ఆధ్వర్యంలో గద్వాల నుండి భద్రాద్రి కొత్తగూడెం వరకు ప్రచార జాతర నిర్వహిస్తున్నట్లు సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 20న మధ్యాహ్నం 12 గంటలకు స్థానిక ఎన్టీఆర్ కాంప్లెక్స్ దగ్గర సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి భారత గడ్డపై 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా 100 సంవత్సరాల పండుగను జరుపుకోవడం జరుగుతుందన్నారు. దేశ విముక్తి కొరకు రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అంజన్న పల్లి రామలింగం,మండల కమిటీ సభ్యులు బంటు రాజేశ్వరి,ఎస్కె షమీం, రమేష్, రైతు సంఘం నాయకులు బంటు బుచ్చయ్య పాల్గొన్నారు

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**సిడిపిఓ మమత.**



*మిర్యాలగూడ, నవంబర్ 18. ప్రభాతవార్త:.*

విద్యార్థులు విద్యార్థి దశలోనే తమ భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా విద్యను అభ్యసించాలని సామాజిక మాధ్యమాల ప్రేరణతో ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ రేఖల మమత అన్నారు. మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మిర్యాలగూడ మండలం మిర్యాలగూడ మండలం అవంతిపురం తెలంగాణ గిరిజన బాలుర కళాశాలలో నషా ముక్త భారత్ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ ల కు బానిసలు కాకుండా ఇంస్టాగ్రామ్, రీ ల్స్ అంటూ సమయాన్ని వృధా చేయకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. అనంతరం మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఎవరూ మాధక ద్రవ్యాలు అలవాటు పడద్దని, అలవాటులు ఎవరైనా ప్రోత్సహించినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల తమ జీవితాలను పాడు చేసుకోవద్దని వాటి వినియోగం, విక్రయాల వల్ల విద్యార్థులు బంగారు భవిష్యత్తును కోల్పోతారన్నారు. అలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. నషా ముక్తాభారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించి మాదక ద్రవ్యరహిత సమాజంగా మార్చడానికి అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జాను నాయక్, అంగన్వాడీ సూపర్వైజర్ రాధిక, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, కళాశాల అధ్యాపక బృందం,అంగన్వాడీ టీచర్లు, పోలీస్ కానిస్టేబుల్ అరుణ, ఉష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నివారిస్తామని ప్రతిజ్ఞ

*మిర్యాలగూడ, నవంబర్ 18 ప్రభాతవార్త*



ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణాని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటంతో పాటు వాటిని నివారిస్తామని మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభవాల గురించి విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించాలన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల ఆదేశాల మేరకు మంగళవారం ప్రధానోపాధ్యాయులు ధర్మనాయక్, మిర్యాలగూడ ఎక్సైజ్ ఎస్సై లు లావణ్య, ఫర్వీన్,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు కొర్ర కృష్ణ కాంత్ నాయక్ లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్బంగా విద్యార్థులు మాదక ద్రవ్యాలు సేవించమని, వాటిని తమ స్నేహితులు, కుటుంబ సభ్యులు, తెలిసిన వ్యక్తులు సేవించకుండా నిరోధించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపేందర్, ముంతాజ్ బేగం,సంతోష్, అనిత జ్యోతి, ధనలక్షి ్మ, అశ్విని, స్పందన, బేబీ రాణి,వినోద, జానయ్య,స్వామి, లక్ష ్మయ్య, మీనా, భవాని, రేణుక,నస్రీన్, సీమ,పేరయ్య,తనూజ, ఎక్సైజ్ సిబ్బంది లతీఫ్, అనిల్, కరుణాకర్, రమణి,శ్రీవాణి,సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రాష్ట్ర నాయకులు కట్ల సైదులు గౌడ్ డిమాండ్

*జాజిరెడ్డిగూడెం నవంబర్18 (ప్రభాత వార్త)*



అర్వపల్లిలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు, ఉస్మానియా యూనివర్సిటీ మలిదశ తెలం గాణ ఉద్యవ ుకా రుడు కట్ల సైదులు గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్లో తీసుకున్న నిర్ణ యాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు. చట్టపరంగా 42!! బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యేలా రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందించాలని సూచించారు.రిజర్వేషన్లపై స్పష్టత లేకుండానే ఎన్నికలపై నిర్ణయాలు తీసుకుంటే, బీసీ వర్గాలు రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పులుసు నరేష్ గౌడ్, పోలెపల్లి ఉదయ్, కేసాని లింగయ్య, సిలివేరు సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## గాంధీ నగర్లో వరాహాల ను నియంత్రించాలి

**మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్**



*మిర్యాలగూడ, నవంబర్ 18 ప్రభాతవార్త*

పట్టణం లోని గాంధీనగర్ 35 వార్డు పరిధిలో విస్తరించిన పందులను నియంత్రించాలని మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు. కాలనీ పరిధిలో విస్తృతంగా వరహాలు సంచారిస్తున్నాయని, వీటి ద్వారా దోమలు అంటు వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందన్నారు. వార్డు ప్రజల ఆరోగ్యం దృష్ట్యా కమిషనర్ స్పందించి కాలనీ నుంచి పందులను తరలించేలా పెంపకం దారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

## అత్యవసర పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవాలి

**సమావేశంలో పలు సూచనలు చేసిన జిల్లా ఫైర్ ఆఫీసర్ కృష్ణారెడ్డి**



*సూర్యాపేట టౌన్, నవంబర్ 18, ప్రభాతవార్త:*

అత్యవసర పరిస్థితులను ధైర్యంగా సమన్వయంతో ఎదుర్కొని ప్రమాదాల నుంచి బయటపడాలని జిల్లా ఫైర్ ఆఫీసర్ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఇమాంపేట మోడల్ స్కూల్ సమీపంలో ఐవోసీఎల్, హెచ్‌పీసీఎల్, గెయిల్, పీఐఎల్ సంస్థలు జిల్లా అధికారుల సమక్షంలో సిబ్బందితో ఏర్పాటు చేసిన మాక్ డ్రిల్ అనంతరం మాట్లాడారు. పైప్ లైన్ రైట్ ఆఫ్ వే లో ఏర్పడిన అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు నిర్వహించిన మాక్ డ్రిల్‌ను అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ జనార్ధన్ రెడ్డి, డీఎస్పీ నర్సింహాచారి, ఐవోసీఎల్, హెచ్‌పీసీఎల్, గెయిల్, పీఐఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఝాన్సీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు

*జాజిరెడ్డిగూడెం నవంబర్18 (ప్రభాతవార్త)*

జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపహాడ్ ప్రాంతంలో ఎంపీడీవో ఝాన్సీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును దెబ్బతీస్తాయని, వాటిని పూర్తిగా దూరం పెట్టాలని సూచించారు.అలాగే వయోవృద్ధులతో సమావేశం నిర్వహించి, వారి హక్కులు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. వృద్ధుల సమస్యలను వినిపించి, త్వరిత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు.



# సిపిఐ పోరాటాలకు వందేళ్ళ చరిత్ర




హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 18, ప్రభాత వార్త

దేశంలో ఎన్నో ప్రజా రైతు కార్మిక పోరాటాలతో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న విప్లవ చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ పార్టీ అని సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావు ల రాములు అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ సిపిఐ పట్టణ సమితి సమావేశం జక్కుల రమేష్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా యల్లావుల రాములు మాట్లాడుతూ సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలలో భాగంగా రాష్ట్రంలో మూడు ప్రచార జాతాలు ప్రారంభిం చ డం జరిగిందని అందు లో ఒక జాత ఈనెల 15 న గద్వాలలో




ప్రారంభమై బయలుదేరుతుందని ఈ జాతాలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యు లు ఎం బాల నరసింహ లు ఉంటారని ఈ ప్రచార జా తా నవంబర్ 20 న తిప్పర్తి కి వచ్చి హుజూర్ నగర్ కు చేరుకుంటుందన్నారు. డిసెంబర్ 26న సిపిఐ శతా బ్ది ఉత్సవాల ముగింపు సభ ఖమ్మం పట్టణంలో 5 లక్షల మందితో నిర్వహిస్తు న్నామని ఆయన తెలిపారు తెలిపారు. సమానత్వం, లౌకికతత్వం, ప్రజాస్వామ్య విలువలు కాపాడుతూ అట్టడుగు వర్గాల ప్రజల హక్కుల కోసం సిపిఐ పార్టీ నిరంత రం చేసిన పోరాటాల చరిత్రను నేటి యువతతో పాటు అన్నీ వర్గాల ప్రజల కు బహిరంగ సభ ద్వారా తెలియజేస్తామన్నారు కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వ ర్లు, జడ శ్రీనివాస్, దొంతగా ని సత్యనారాయణ గౌడ్, మామిడి వెంకయ్య, జక్కు ల రమేష్, జడ వెంకన్న, సుందరి పద్మ, యల్లావుల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార జాతను జయప్రదం చేయండి



గరిడేపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త :

సిపిఐ నిర్వహిస్తున్న ప్రచార జాతను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు కోరారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో మంగళవారం ప్రచార జాతకు సంబంధించిన కరపత్రికలను ఆయన ఆవిష్కరించారు. సందర్భంగా మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు ముందస్తుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రచార జాతలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నీలో భాగంగానే ఈనెల 20వ తేదీన గరిడేపల్లికి వచ్చే ప్రచార జాతలో అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు ప్రపంచ దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని ఆ బహిరంగ సభను కూడా విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఎడ్ల అంజన్ రెడ్డి, ప్రధాని సైదులు, వెంకన్న, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు పంగ సైదులు, షేక్ సైదా హుస్సేన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

మేళ్ళచెర్వు నవంబర్ 18 ప్రభాత వా



స్థానిక శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం మాస శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి.పుణ్యాహవచనం గణపతి ఆరాధనలు రక్షాబంధనం స్వామి వారికి అమ్మవారికి పట్టువస్త్రాలతో వివిధ రకాల పుష్పమాలలతో అలంకరణ జిలకర్ర బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు, మంగళహారతులు, గుడిసేవలు, శాస్త్రోక్తంగా, కన్నుల పండువగా జరిగాయి. శ్రీగోదా భూనీళ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ షిరిడి సాయి బాబా, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీ దుర్గాదేవి, శ్రీగణపతి ఆలయాలలో శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ కోదండరామ స్వామి, శ్రీకృష్ణాఆలయం, శ్రీ విజయ గణపతి ఆలయాలలో కార్తీక మాసోత్సవ కార్యక్రమాలలో భాగంగా దీపపూజలు, కార్తీక, దామోదర ఆరాధనలు, శ్రీవిష్ణుసహస్ర నామపారాయణములు, పంచామృత అభిషేకములు, అర్చనలు, మంగళ హారతులు, దీప ప్రార్థనలు గోమాతకు పూజలు, దైవ నామ స్మరణ భజనలు, ఆకాశదీపోత్సవములు, గుడి సేవలు, అన్న ప్రసాద వితరణ అనేక ఆరాధనలు, విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహా రెడ్డినిర్వహణాధికారి నాగెళ్ళ శంభి రెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంబిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ పాల్గొన్నారు

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 18, ప్రభాతవార్త :

విద్యార్థులు యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తు వైపు అడు గులు వేయాలని హుజూర్ నగర్ ఎస్సై బండి మోహన్ బాబు అన్నారు. మంగళవారం పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళా శాలలో డ్రగ్స్ నిర్మూలన అవ గాహన కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు యువత గంజాయి, ఆల్కా హాల్, ఇతర మత్తును కలి గించే డ్రగ్స్ పదార్థాలకు బానిస లుగా వారి బంగారు జీవితాలను నాశ నం చేసుకోవద్దని కోరారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్క రూ పోలీస్ వారికి సహకరించి వాటి నిర్మూలనకు కృషి చేయా లని సూచించారు. ఈ సంద ర్భంగా విద్యార్థుల చేత డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ నిర్వహించారు ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ గుంటుపల్లి శ్రీనివాస్, ఏఎస్ఐ బలరామిరెడ్డి, అధ్యాప కులు బ్రహ్మాచారి, శ్రీనివా సరెడ్డి నాగులు మీరా, రమణా రెడ్డి సూరారెడ్డి శోభా రాణి, ఉపేంద్ర హరుణ జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదే.



హుజూర్ నగర్ రూరల్, నవంబర్ 17, ప్రభాతవార్త

తల్లిదండ్రుల పోషణ బాధ్యత వారి పిల్లలదేననిఅంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని లింగగిరి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధుల సంక్షేమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ తల్లిదండ్రులు,వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రుల పోషణ బాధ్యత వారి పిల్లలదేనన్నారు.ఈ విషయంలో పిల్లలను అడిగే హక్కు తల్లిదండ్రులకు ఉందని, తల్లిదండ్రులు తమను తాము పోషించుకోలేని స్థితిలో ఉన్నప్పుడు చట్టమే వారి కయ్యే ఖర్చులు పిల్లలనుండి ఇప్పిస్తుందని తెలిపారు. అదే విధంగా డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, డ్రగ్స్, గంజాయి, ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో భాగస్వామి కావాలని కోరారు. అనంతరం ప్రతి ఒక్కరి చేత మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సోనేర్, సిహెచ్ఓ పద్మ, పీహెచ్సీ డాక్టర్ శ్రీనివాస్,యునాని, డాక్టర్ విజయ్, ఏఎన్ఎం అలివేలు మంగ, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణ పనులు నిలిపివేత



నేరేడుచర్ల నవంబర్ 18 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా శ్రీ సరస్వతి శిశుమందిర్ నుండి కనకదుర్గమ్మ గుడి వరకు నిర్మిస్తున్న రోడ్ పనులు నక్ష ప్రకారం పూర్తిస్థాయిలో నిర్మించాలని డిమాండ్ చేస్తూ 50 ఫీట్ల రహదారి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డు నిర్మాణ పనులను అడ్డుకొని నిలిపివేశారు,ఈ రహదారి అసంపూర్తిగా నిర్మిస్తున్న విషయం తెలుసుకొని నిర్మాణానికి ఉపయోగిస్తున్న టిప్పర్ ముందు కూర్చుని నిరసన వ్యక్తం చేస్తూ పనులను నిలిపివేశారు ఈ సందర్భంగా50 ఫీట్ల రోడ్ పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ మున్సిపాలిటీ అధికారాలుకు ఎన్నిసార్లు విన్నవించుకున్న రోడ్ నీ అసంపూర్తిగా చేపట్టడం రోడ్ కి ఇరువైపులా ఉన్నటువంటి ప్రజలు ఎన్నిసార్లు విన్నవించుకున్న అధికారులుపట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు,రహదారి నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో నక్ష ప్రకారం నిర్మించేంతవరకు ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమం లో 50 ఫీట్ల రోడ్ పరిరక్షణ సమితి సభ్యులు రాపోలు నవీన్ కుమార్, వాసపల్లయ్య, గోపగాని మారయ్య గౌడ్, వాసా కరుణాకర్, సయ్యద్ హుస్సేన్, కొణతం నాగిరెడ్డి, సంకల మద్ధిసత్యనారాయణ రెడ్డి, హుస్సేన్ శ్రీనివాస్ శ్రీరాం రెడ్డి సైదులు రాంబాబు సత్యనారాయణఅంజయ్య రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ శతమా వార్షికోత్సవాలకు విస్తృతంగా ప్రచారం



నేరేడుచర్ల నవంబర్ 18 ప్రభాతవార్త

సిపిఐ పార్టీ శతమా వార్షికోత్సవాలకు ఈనెల 20 రానున్న ప్రచార జాతకు వివిధ రూపాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. మంగళవారం వార్షికోత్సవం విజయవంతం చేయాలని వాల్ రైటింగ్ కార్యక్రమాన్ని పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూకరపత్రాల ద్వారా వాల్ రైటింగ్ ద్వారా కళారూపాల ద్వారా ప్రతి గ్రామంలోనూ సిపిఐ 100 వార్షికోత్సవ సభ యొక్క ఉద్దేశాన్ని లక్ష్యాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని, మారుమూల గ్రామాలకు, గిరిజన తండాల్లోడు పార్టీ సిద్ధాంతాలను ప్రచారం చేయాలని సిపి పార్టీ నాయకులు చేసిన త్యాగాలను ఈ తరం యువతకు పార్టీ ప్రజాసంఘాలలో వాళ్ల సభ్యులుగా చేర్చుకొని పార్టీ బలోపేతానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్షి మ్మ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను,బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, బత్తిని శ్రీనివాస్ గౌడ్ బండి శ్రీనివాస్ ఎస్ కెహజరత్ తదితరులు పాల్గొన్నారు

## నేడు అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజ

పూనేరేడుచర్ల నవంబర్ 18 ప్రభాతవార్త

నేరేడుచర్ల పట్టణంలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈనెల 19 నమండల పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి మంగళవారం తెలిపారు, 19 న ఉదయం 6 గంటలకు పట్టణంలోని పాత రామాలయం నుండీ కలిశాలతో ఊరేగిపుంగా అయ్యప్ప స్వామి ఆలయానికి చర్చి. అనంతరం మండల పూజ, ప్రత్యేక అభిషేకాలు, హోమాలు నిర్వహిస్తారు. 12గంటలకు మహా అన్న ప్రసాదకార్యక్రమం. సాయంత్రం 5 గంటలకు అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాన్ని పుర వీధుల్లో ఊరేగించనున్నట్లు. తెలిపారు.

# శరవేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

తుర్కపల్లి, నవంబర్ 18 ప్రభాతవా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్తాపంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మండలంలో ఇల్లు లేని పేదలకు ఆసరాగా నిలుస్తునాయి. మంగళవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో హౌసింగ్ డిఇ శ్రీరాములు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎంపికైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను ముమ్మరంగా చేపడుతున్నారు. ఈ ఏడాది లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలకు ముగ్గులు పోసుకొని పిల్లర్లు ఏర్పాటు చేసుకొని బేస్మాత్ లెవెల్ నిర్మాణాలు కొనసాగుతూ స్లాబ్ లెవెల్ వరకు వచ్చాయి. వాసాలమర్రి గ్రామంలో



143 మంజూరి అయినవి. స్టార్ట్ కాని వాటివి 48 మార్కౌట్ ఇచ్చింది. 95 బేస్మెంట్ లెవెల్ ,83 రూఫ్ లెవెల్, 43 రూఫ్ కాస్టింగ్ లెవెల్ 28 పుర్తియినవి. వాసాలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశనికి సిద్ధంగా ఉన్నాయే. పంచాయత్ సెక్రటరీ ఎప్పటికపుడు ఫోటో కాప్చర్ చేసి అప్లోడ్ చేస్తున్నారు. తుర్కపల్లి మండలంలో కలెక్టర్ అప్రూవ్ చేసింది 539 అందులో స్టార్ట్ కాని వాటివి 76 మార్కౌట్ ఇచ్చింది. 463 బేస్మెంట్ లెవెల్, 356 రూఫ్ లెవెల్, 195 రూఫ్ కాస్టింగ్, లెవెల్ 112 పుర్తియినవి. ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు 95!! పూర్తయ్యాయని హౌసింగ్ ఏఈ నరేష్ తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఎంత త్వరగా ఇల్లు పూర్తి చేసుకుంటే అంత వేగంగా బిల్లు చెల్లిస్తామని నరేష్ పేర్కొన్నారు. హౌసింగ్ ఏఈ గ్రామంలో పర్యటిస్తూ ఇందిరమ్మ ఇల్లు సందర్శించి పరిశీలిస్తున్నారు. బిల్లులు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.

# పత్తి రైతులను ఆదుకునేలా ప్రభుత్వం పై వత్తిడి

### .హరీష్ రావుకు రైతుల విజ్ఞప్తి

భువనగిరిరూరల్ (యాదగిరిగుట్ట,) నవంబర్ 18, ప్రభాతవార్త

సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలలో రైతులు పత్తిని అమ్ముకోలేక తీవ్ర అవస్థలు పడుతున్నారని ... పత్తి రైతులను వెంటనే ఆదుకోవాలని కోరుతూ సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదన చారిల కు యాదగిరిగుట్ట, ఆలేరు మండలాల రైతులు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నుంచి వరంగల్ కు పత్తి కొనుగోలు కేంద్రాలను పరిశీలించేందుకు వెళుతున్న వారిని మార్గమధ్యలోని ఆలేరు సాయిబాబా గుడి సమీపంలో యాదగిరిగుట్ట పిఏసిఎస్ బ్యాంక్ చైర్మన్ ఇమ్మిడి రామిరెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్యు, యాదగిరిగుట్ట మండలం కురుమ సంఘము అధ్యక్షుడు కొడే మహేందర్, బీఆర్ఎస్ కార్యకర్తలు వారిని ఆపారు. సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలో పత్తి, వరి దాన్యం రైతులు అరుగాలం శ్రమించి పండించిన వంటను అమ్ముకో లేని దయ నియస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని వారి దృష్టి తీసుకువెళ్లారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు హరీష్ రావు, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచార్యులు మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పూలమాలలు శాలలతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట పిఏసిఎస్ బ్యాంక్ చైర్మన్ ఇమిడి రామిరెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరు శంకరయ్యులు, యారిగిరిగుట్ట మండల అధ్యక్షుడు కొడే మహేందర్ లు ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, కుండే క్రాంతి, కుండే శ్రీశైలం, బొల్లిపల్లి సత్తిబాబు, కర్నాకర్, పంజల సురేష్, ఆరె రాజు, ఆరె ప్రశాంత్, కుండే శ్రీకాంత్, గీసే బాబు లు ఉన్నారు.



# షాపునకు షాపు !! ఇల్లుకు ఇల్లు ఇవ్వాల్సిందే

**పాత గుట్ట రోడ్డు బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**ఈనెల 20న పాత గుట్ట చౌరస్తా వద్ద టిఆర్ఎస్ భారీ రాస్తారోకో, ధర్నా**

**బి ఆర్ ఎస్ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి**

భువనగిరిరూరల్ (యాదగిరిగుట్ట,), నవంబర్ 18, ప్రభాతవార్త:

పాత గుట్ట రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు స్థలాలు కోల్పోతున్న బాధితులను ప్రభుత్వం తక్షణమే తగిన విధంగా ఆదుకోవాలని లేకపోతే బి ఆర్ ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమం చేపడతామని ఆ పార్టీ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి హెచ్చరించారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలోని బి. ఆర్. ఎస్ కార్యాలయంలో ఆయన పాతగుట్ట రోడ్డు బాధితులు బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాతగుట్ట రోడ్డు విస్తరణకు గాను రోడ్డుకు ఇరువైపులా 20 ఫీట్ల చొప్పున 40 ఫీట్ల మేరకు విస్తరణ చేయాలని ప్రతిపాదన చేశారని అన్నారు కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డుకు ఇరువైపులా 25 ఫీట్ల చొప్పున మొత్తం 50 ఫీట్ల మేరకు విస్తరణ చేయాలని నిర్ణయించడంతో షాపులు ఇండ్లు అనేకమంది కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే రోడ్డు విస్తరణలో భాగంగా దుకాణాలు ఇండ్ల స్థలాలు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం



తగిన విధంగా ఆదుకోవాలని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం యాదగిరిగుట్ట ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఇల్లు కోల్పోయిన వారికి ఇల్ల స్థలాలు కోల్పోయిన వారికి స్థలాలు దుకాణాలు కోల్పోయిన వారికి దుకాణాలు ఇచ్చారని గుర్తు చేశారు అదే రకంగా పాత గుట్ట రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోయిన వారికి ఇండ్లు దుకాణాలు కోల్పోయిన వారికి దుకాణాలు స్థలాలు కోల్పోయిన వారికి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు నష్టపరిహారంతో పాటు వీటన్నింటిని ప్రభుత్వం తక్షణమే ఇవ్వాలని అన్నారు లేకపోతే పాత గుట్ట రోడ్డు బాధితుల తరఫున తాము పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని అన్నారు.

పాతగుట్ట రోడ్డు బాధితులకు న్యాయం జరిగే వరకూ తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. పాత గుట్ట రోడ్డు బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ ఈనెల 20వ తేదీ గురువారం రోజున పాత గుట్ట చౌరస్తా వద్ద బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పాత గుట్ట రోడ్డు బాధితులతో కలిసి పెద్ద ఎత్తున రాస్తారోకో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రకటించారు ఈ ధర్నా రాస్తారోకోకు పాతగుట్ట బాధితులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలువురు పాత గుట్ట రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు స్థలాలు దుకాణాలు కోల్పోతున్న బాధితులు కూడా పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. తమకు న్యాయం జరిగేందుకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేసేందుకు ముందుకు వచ్చినందుకు బి ఆర్ఎస్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరితో పాటు ఆ పార్టీ పట్టణ కార్యదర్శులు ఆరే శ్రీధర్ గౌడ్, దేవ పూజ అశోక్, సీనియర్ నాయకులు పెరబోయిన సత్యనారాయణ, దండ బోయిన వీరేష్ యాదవ్, బబ్బురి వెంకటేష్ గౌడ్, కంసాని స్వామి వాసం రమేష్, గాదపాక క్రాంతి, బుడుగే సత్తయ్య గౌడ్, పాతగుట్ట రోడ్డు బాధితులు కంసాని రేవతి, కంసాని లక్షి ్మ, కంసాని కాళీ, కంసాని శేఖర్, కంసాని అరవింద్, కంసాని మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట వార్త



### ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ 2 పోస్టులో మెరిసిన గిరిజన అమ్మాయి

తుర్కపల్లి, నవంబర్ 18 ప్రభాతవా

త్తుర్కపల్లి మండలం సంగ్య తండాకు చెందిన దిరావత్ సర్వన్ నాయక్ కుమార్తె దిరావత్ మమత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఎం. హెచ్. ఎస్. ఆర్. బి మెడికల్ బోర్డు విడుదల చేసిన మెడికల్ డిపార్ట్మెంట్ గ్రేడ్ 2 పోస్టుల ఫలితాల్లో అద్భుత ప్రతిభతో ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించింది. గిరిజన వర్గానికి చెందిన ఈ ప్రతిభావంతురాలు సాధించిన విజయంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, మండల ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేశారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబంలో పెరిగినప్పటికీ మమత చిన్నప్పటి నుంచి చదువులపై అపారమైన ఆసక్తి ప్రదర్శించింది



### విద్యుత్ ఓవర్ లోడ్ సమస్యను పరిష్కరించాలని రైతుల వినతి

తుర్కపల్లి, నవంబర్ 18 ప్రభాతవా



త్తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని జాలుబాయి కట్ట వద్ద ఉన్న ట్రాన్స్ఫారం తీవ్రంగా ఓవర్ లోడ్ అవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నామని మండల సబ్ స్టేషన్ లో ఏ ఈ కి వినతి పత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ట్రాన్స్ఫారం సామర్థం సరిపోక పంటల సాగుకు విద్యుత్తు సరఫరా అంతరాయం కలుగుతోందని, వెంటనే కొత్త ట్రాన్స్ఫారం ఏర్పాటు చేసి సామర్థ్యాన్ని పెంచాలని ఏఈ బిక్షపతిని కోరారు,

### ఆర్య వైశ్యులు సామాజిక సేవలో ముందుండాలి

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 18, ప్రభాతవార్త



ఆర్య వైశ్యులు సామాజిక సేవ తో పాటు రాజకీయ రంగం లో ముందుండాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వర్లు అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని ఆర్యవైశ్య కార్తీక మాస వనబోజన కార్య క్రమం మంగళవారం పట్టణం లోని కల్వకొలను రామ నాధం మామిడి తోటలో నిర్వహించా రు. కార్యక్రమం లో భాగంగా ముందుగా సామూహిక సత్య నారాయణ స్వామి వ్రతాలు నిర్వ హించి ఆర్యవైశ్య పెద్దలకు చిన్నారులకు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వ రరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో ఆర్య వైశ్య లు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భం గా ఆయనను ఆర్య వైశ్య సంఘం నాయకులు ఘనం గా పూలమాల శాలువాతో సత్కరించారు కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్య క్షులు ఓరుగంటి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి లక్షి ్మ నరసింహారావు ట్రెజరర్ తొడు పునూరు శేఖర్ మాజీ అధ్యక్ష డు మాశెట్టి అనంతరాములు, నాయకులు కుక్కడపు రామ్మో హన్ రావు , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నాగేశ్వరరా వు, అశోక్ కుమార్, బచ్చు రామారావు, అయ్యప్ప, పాపారా వు కొండలు, చిల్లంచర్ల ఆనంద్, ఆ వో పా అధ్యక్షులు వంగవీటి సతీష్, పెనుగొండ శ్రీనివాస్, గుండా రమేష్ , నందయ్య, గెల్లి రవి, పొలిశెట్టి వెంకటేశ్వ ర్లు, కొత్తా శ్రీనివాస్, భాస్కర్, శేఖర్, దయాకర్, చిరంజీవి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రాష్ట్ర కమిషనర్ కార్యాలయం ముందు మహా ధర్నా జయప్రదం చేయండి

### చేనేత కార్మిక సంఘం నాయకులు వంగరి బ్రహ్మం


.తిరుమలగిరి నవంబర్ 18 ప్రభాతవార్త.

చేనేత కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రుణమాఫీ చేయాలని,నేతన్న భరోసా పథకం జియో టాగ్ కలిగిన చేనేత కార్మికులకు ఏలాంటి ఆంక్షలు లేకుండా అమలు చేయాలని,చేనేత సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు జరపాలని,నేతన్న కు చేయూత త్రిఫ్టు పథకం ద్వారా కార్మికులకు రావాల్సిన నిధులు వెంటనే విడుదల చేయాలని,నేతన్న భీమా దరఖాస్తు చేసుకున్న నెల రోజులలో కార్మికుని కుటుంబానికి అందజేయాలని ,ఇంకా అనేక చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై శాఖ మంత్రి వర్యులకు,శాఖ కమిషనర్ శాఖ ఉన్నత అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవడం తో సమస్యల పరిష్కారం డిమాండ్ చేస్తూ నవంబర్ 20 తేదిన హైదరాబాద్ నాంపల్లి లోని రాష్ట్ర చేనేత కమిషనర్ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహా ధర్నాకు పిలుపును ఇచ్చారు. తిరుమలగిరి మండలం నుండి చేనేత కార్మికులు పెద్ద ఎత్తున మహా ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని



చేనేత కార్మిక సంఘం నాయకులు వంగరి బ్రహ్మం పిలుపునిచ్చారు. మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రము లోని చేనేత సహకార సంఘం ఆవరణలో చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి మహా ధర్నా కరపత్రాలు ఆవిష్కరణ చేసి కార్మికులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో దుస్స రామ్మూర్తి,మద్దూరి శంకరయ్య, వంగరి సూర్యనారాయణ,వంగరి సోమయ్య,అమృతం రాజు, మద్దూరి కృష్ణమూర్తి, రాపోలు కొండయ్య, అక్కల ఉప్పలయ్య,వంగరి పెద్ద సోమయ్య, వంగరి సోమకృష్ణ, వీరబత్తిని మల్లయ్య,మద్దూరి ఉమేష్, ఎనగందుల రవి, వెంగళి మధు,మంచే అంబదాస్,మద్దూరి శ్రీనివాస్,వీరబత్తిని మురళీ,కోట రాములు, వంగరి కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## విద్య రంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

### .విద్య కాషాయీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం.

తిరుమలగిరి నవంబర్ 18 ప్రభాతవార్త.




రాష్ట్రంలో విద్యారంగాన్ని పటిష్టం చేయకుండా విద్యార్థుల పట్ల వ్యతిరేకత భావంతో విద్యా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యమించాలని పిడి ఎస్ యు సూర్యాపేట డివిజన్ 24వ మహాసభ సందర్భంగా ఈ మహాసభ కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పిడి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు గంట నాగయ్య, పిడి ఎస్ యు మాజీ రాష్ట్ర నాయకులు బొడ్డు శంకర్, పిడి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ లు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాల అవలంబిస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జార్జిరెడ్డి, జంపాల, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్ లాంటి ఎందరో అమరవీరులు అందించిన స్ఫూర్తితో గత 50 సంవత్సరాలుగా విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తున్న విద్యార్థి సంఘం పిడి ఎస్ యు అని కొనియాడారు. రాష్ట్రంలో విద్యారంగం పట్ల నిర్లక్ష్య భావంతో పరిపాలన కొనసాగిస్తూ, ఈ ప్రభుత్వం అలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై విద్యార్థులు ఐక్యంగా ఉద్యమించి సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చేముందు విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించడంలో ప్రధాన పాత్ర పోషిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల గురించి పట్టించుకునే పరిస్థితి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యా కాషాయకరణ పెంచి పోషిస్తూ విద్యార్థుల మెదళ్లను మతోన్మాదం వైపు మళ్లించే ప్రయత్నం చేస్తుందని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ మహాసభకి అధ్యక్షత పిడి ఎస్ యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ వహించారు. ఈ కార్యక్రమం లో పిడి ఎస్ యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి,లెనిన్, భార్గవ్, పవన్, ఆమనీ, చరణ్, సిద్ధు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

మాదకద్రవ్యాల విముక్తి భారత దేశ నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన నషా ముక్తా భారత్ అభియాన్ ఐదేళ్ల పూర్తి సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం లో మాదకద్రవ్యాల నిర్మూలన కొరకై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహా తో కలిసి, పోలీస్ అధికారులు, సిబ్బంది సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పౌరుడు, ముఖ్యంగా ప్రతి పోలీసు, యాంటీ నార్కోటిక్ డ్రగ్ వారియర్ గా పనిచేయాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడితే భవిష్యత్తు అంధకారం అవుతుందని ఈ అలవాటు వ్యసనంగా మారి వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాదు కుటుంబం, సమాజం మొత్తాన్ని దెబ్బతీస్తుందని యువత భవిష్యత్తు కోసం అందరూ కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. పోలీస్ విభాగం మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టడంలో కఠిన చర్యలు తీసుకుంటుందని తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారిలో అవగాహన కల్పించాలని తెలిపారు. డ్రగ్స్ బారిన పడిన, రవాణా చేస్తున్న, అమ్మిన అట్టి వ్యక్తుల సమాచారం లోకల్ పోలీసులకు , డయల్ 100 కి ,టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం ప్రతి



పోలీసు, యువత సైబర్ వారియర్ గా పనిచేస్తున్నారు అని ఇకనుండి యాంటీ నార్కోటిక్ డ్రగ్ వారియర్ గా పనిచేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కొరకు డ్రగ్స్ ఫ్రీ సూర్యాపేట జిల్లా కొరకు ప్రజలంతా పాటుపడాలని ఎస్పీ కోరారు. పోలీసులు స్కూల్స్, కాలేజీలలో, గ్రామాలలో కాలనీలలో, పట్టణాలలో ప్రజలకు డ్రగ్స్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలను వివరంగా, విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాల అదే విధంగా డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ, డ్రగ్ రహిత జిల్లా కొరకు అందరు పాటుపడాలని అన్నారు.మాదకద్రవ్యాల నివారణలో పోలీసు–ప్రజా భాగస్వామ్యం కీలకమని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిఆర్బి డిఎస్పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, ఏ.వో మంచి భార్గవి, ఆర్ఎస్ఐ లు అశోక్, సురేష్, రాజశేఖర్, సాయిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

నూతనకల్.. నవంబర్ 18 ప్రభాతవార్త.





. డ్రగ్స్ రహిత సమాజమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, మాదకద్రవ్యాల నియంత్రణకు సమాజం ముందుకు రావాలని మండల వైద్యాధికారి డాక్టర్ లిఖిత్ అన్నారు.మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాదకద్రవ్యాల నిరోధకతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మాదకద్రవ్యాల నియంత్రణ పై జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ క్రియాశీల భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.గంజాయి,డ్రగ్స్ అమ్మకం కొనడం, అక్రమ రవాణా చేయడం చట్టరీత్యా నేరమని,నేటి సమాజంలో డ్రగ్స్ దుర్వినియోగం అత్యంత ప్రమాదకరమైన ప్రజా ఆరోగ్య సమస్యగా మారి యువతపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని పేర్కొన్నారు. డ్రగ్స్ ను ఉపయోగించడం వలన మానవ శరీరంలోని ప్రతి ఒక్క అవయవం దెబ్బతిని దీర్ఘకాలికంగా అవయవాలు పనిచేయకుండా అవుతాయని అన్నారు.డ్రగ్స్ దుర్వినియోగాన్ని నియంత్రించడానికి అవగాహన కార్యక్రమాలు పాఠశాల,కాలేజీ లలో ఐఇసి చర్యలు, కౌన్సిలింగ్ సేవలు,వైద్య చికిత్స, కుటుంబ మద్దతు అవసరమని, దీనికై సమాజం మొత్తం ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. మత్తు పదార్థాల నుండి దూరంగా ఉంచడం యువత ఆరోగ్యం,భవిష్యత్తు,కుటుంబ సంతోషం,సమాజ అభివృద్ధికి కీలకమైన అడుగు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అమూల్య, పిహెచ్ఓ చరణ్ నాయక్, హెచ్ ఎస్ చిన్ని, ఎం ఎల్ హెచ్ పి మనీషా, ఆరోగ్య కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రజానాట్యమండలి కళాకారులకు ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలి

తుంగతుర్తి. నవంబర్ 18. ప్రభాతవార్తల

కలల కోసం కాదు కళ అనేది ప్రజల కోసం అని ప్రజానాట్యమండలి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకన్న అన్నారు .మంగళవారం తుంగతుర్తి లోని పెన్షనర్స్ భవనంలో అంబేడ్కర్ ,అంజన్న చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం జరిగిన పిఎన్ఎమ్ డివిజన్ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజానాట్యమండలి 1943లో స్థాపించబడి నేటికీ 82 సంవత్సరాలు అవుతున్నది అవిశ్రాంత ప్రస్థానం ప్రజానాట్య మండలి అత్యధిక సాంస్కృతిక బృందాలు ప్రజా కళా సైన్యం తో నడుస్తుందని అన్నారు.ప్రజానాట్యమండలి పాలకుల యొక్క మోసపూరిత వాగ్దానాలను పెట్టుబడిదారి వ్యవస్థ దోపిడిని ఎప్పటికప్పుడు కళా రూపంలో ఎండ గడుతూ ఈ దేశంలో ఉన్న సామాన్య మధ్యతరగతి ప్రజలను మేల్కొల్పుటకు దోహదపడుతుందని అన్నారు. రాష్ట్రంలో జరిగిన సారా వ్యతిరేక ఉద్యమంలో కళాకారుల ఆటపాట వీధి నాటకాలతో ప్రచారం చేసి ప్రజలను చైతన్యం చేసిందని అన్నారు.సమభవన సంఘాలను ఏర్పాటు చేసి పాలన యంత్రాంగం ఆధ్వర్యంలో మూడ నమ్మకాలు సామాజిక అంశాలు ముఖ్యంగా 1992 నల్గొండ జిల్లాలో జరిగిన సంపూర్ణ అక్షరాస ఉద్యమంలో ఐదు వేల మంది కళాకారులను తయారు చేసి గ్రామ గ్రామాన అక్షరాస్యత ఆవశ్యకతను ప్రచారం చేసి రాష్ట్ర ప్రభుత్వం మెప్పు పొందిందని అన్నారు . ఈ మధ్యకాలంలో యువత చెడు మార్గంలో పోతున్న మహమ్మారి డ్రగ్స్ పై కళారూపంతో యువతను చైతన్యం చేయుటకు నడుం బిగించిందని తన ఆటపాట పల్లె శుద్ధులతో వీధి నాటకాల నిర్వహించాలని నిర్ణయించిందని అన్నారు. ప్రజానాట్యమండలి అలుపెరగకుండా ప్రభుత్వపరంగా ప్రైవేట్ పరంగా మంచి మార్గాల కోసం నిరంతరం చేస్తుందని అన్నారు. ప్రభుత్వాలు ప్రజానాట్యమండలి కళాకారులకు ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలని పెన్షన్ సౌకర్యం కల్పించాలని అర్హత కలిగిన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు .ఈ కార్యక్రమానికి మాజీ ప్రజానాట్యమండలి కళాకారుడు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు బచ్చలకూరి రాంబాబు,జోగునూరి సుందర్రావు కరుణ, మాజీ జెడ్పిటిసి తాడి విజయమ్మ ,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుర్ర శ్రీనివాసు ,పిఎన్ఎమ్ తుంగతుర్తి బాధ్యులు రాష్ట్ర కమిటీ సభ్యుడు బూర్గుల ప్రభాకర్, ఈదుల వీర పాపయ్య, పోలేపాక శ్రీనివాసు, జై భీమ్ కళాకారుడు పల్లెర్ల మల్లేష్, సైదులు, మచ్చ నరసయ్య ,శైలజ ,అరుణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి అనారోగ్యంతో మృతి

భూపాల్ రెడ్డి మృతదేహం, చిత్రపటం వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

*చౌటుప్పల్, నవంబర్ 18 ప్రభాతవార్త.*

చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, సిపిఎం సీనియర్ నాయకులు, ఉమ్మడి నల్గొండ జిల్లా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతల భూపాల్ రెడ్డి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న ఆయన నివాసానికి వెళ్లి భూపాల్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్, పల్లె శేఖర్ రెడ్డి, మొగుదాల రమేష్ గౌడ్, బోయ దేవేందర్, సుర్వి నరసింహ గౌడ్, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, బూరుగు కృష్ణారెడ్డి, గోష్టిక కరుణాకర్, బొడిగె బాలకృష్ణ, సందగళ్ల సతీష్, శ్రీనివాస్ రావు, పోలోజు శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శ్రద్ధగా చదవాలంటే మెరుగైన సదుపాయాలు ఉండాలి

*చౌటుప్పల్,నవంబర్ 18 ప్రభాతవార్త.*

గదిలో విద్యార్థులు ఏకాగ్రతతో శ్రద్ధగా చదవాలంటే మెరుగైన సదుపాయాలు ఉండాలనే ఆలోచనతో పనిచేస్తున్నట్లుగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి తెలిపారు. తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారు. దాంట్లో భాగంగానే మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో 1.50 కోట్ల రూపాయల సొంత నిధులతో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించారు.. నియోజకవర్గంలోని 18 రెసిడెన్షియల్ పాఠశాలలో కూడా మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నారు. దాంట్లో భాగంగానే మంగళవారం చౌటుప్పల్ లోని తన వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో నారాయణపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా నూతన భవనాల నిర్మాణం, నూతన బాత్రూంలు టాయిలెట్స్ నిర్మాణం, డైనింగ్ హాల్స్, వంటగది, ప్రహరీ గోడ నిర్మాణం, ఆటస్థలం ఆధునీకరణ తో పాటు విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారం కోసం విద్యాశాఖ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వ నుండి మంజూరై వస్తున్న నిధుల కు తోడు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తరపున కూడా సొంత నిధులు కేటాయిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నారాయణపూర్ కస్తూరిబా బాలికల పాఠశాల నూతన భవనాల నిర్మాణ నమూనాను ఎమ్మెల్యే కు చూయించారు. అధికారులు విద్యార్థినుల అవసరాలకు అనుగుణంగా భవనాల నిర్మాణ నమూనాలో పలు మార్పులు చేయాలని సూచించారు. వీలైనంత త్వరగా నూతన భవనాల నిర్మాణం చేపట్టాలని అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ చలికాలంలో విద్యార్థులు చన్నీళ్లతో స్నానాలు చేయడం చాలా కష్టంగా ఉంటుందని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేడినీటి కోసం గీజర్లు ఏర్పాటు చేస్తామని, వీటితో పాటు, ఇన్వర్టర్, డైనింగ్ హాల్, టాయిలెట్స్ కి సహకారం అందిస్తామన్నారు. రాత్రి సమయంలో వసతి గృహాలలో విద్యార్థులు ఇబ్బందులు పడొద్దని నారాయణపురం మండల కేంద్రంలోని కేజీబీవీ మోడల్ స్కూల్, చౌటుప్పల్ లోని కేజీబీవీ మోడల్ స్కూల్ గురుకుల పాఠశాల, చౌటుప్పల్ మండలంలోని తూప్రాన్ పేటలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలకు విద్యుత్ సమస్య రాకుండా ప్రతి పాఠశాలకు 100 కేవీ ట్రాన్స్ఫార్మర్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను ఫోన్ లో ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, చౌటుప్పల్ ఎంఈఓ గురువారావు, డిఈ శివ కుమార్, కాంట్రాక్టర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# చింతల భూపాల్ రెడ్డి ఆశయ సాధనతోనే నిజమైన నివాళులు

సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

*చౌటుప్పల్, నవంబర్ 18ప్రభాతవార్త.*

భూపాల్ రెడ్డి చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా, ఎంపీటీసీగా, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా తన జీవితాంతం పేద ప్రజల సంక్షేమం కోసం సిపిఎం పార్టీ విస్తరణ కోసం అహర్నిశలు కృషి చేశారని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. భూపాల్ రెడ్డి మరణ వార్త తెలుసుకున్న వెంటనే ఆయన చౌటుప్పల్ లోని నివాసం చేరుకొని పార్థివదేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నిర్మాణంలో కందాల రంగారెడ్డి వారసత్వాన్ని అందుకొని పార్టీపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలను తిప్పికొట్టడంలో చౌటుప్పల్ ప్రాంతంలో కీలకంగా పని చేశారని అన్నారు. సర్పంచ్ గా పనిచేస్తున్న సమయంలో ఉమ్మడి రాష్ట్రంలోనే చౌటుప్పల పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్ది ఉత్తమ సర్పంచ్ అవార్డును అందుకున్న వ్యక్తి భూపాల్ రెడ్డి అన్నారు. నిరంతరం ప్రజల్లో ఉండడం ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించడం ఆయన దినచర్యగా ఉండేదని అన్నారు. పార్టీ లో పని చేసే యువ కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దడంలో వారిని ప్రోత్సహించడంలో ఆయనది ఒక ప్రత్యేకమైన



స్థానమని అన్నారు. చౌటుప్పల్ ప్రాంతంలో సిపిఎం పార్టీని మరింత నిర్మాణం చేయడంలో పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి కాపడటంలో కీలకంగా పని చేశారని, వారు ఈరోజు భౌతికంగా దూరం కావడం బాధాకరమన్నారు. వారి యొక్క ఆశయాలను ఆదర్శాలను పాటిస్తూ ముందుకు సాగడం వారికిచ్చే ఓ ఘనమైన నివ్వాలని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు. సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య ,జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ ,బొంతల చంద్రారెడ్డి ,కొండమడుగు నరసింహా , ఆశయ,బూర్గు కృష్ణారెడ్డి ,గంగాదేవి సైదులు, ఎండి పాషా, గోశిక కరుణాకర్, అవ్వారు రామేశ్వరి బండారు నరసింహా, బత్తుల శ్రీశైలం, చింతల దామోదర్ రెడ్డి ,దండా అరుణ్ కుమార్ ,గోపగోని లక్ష్మణ్ తదితరులు నివాళులు అర్పించారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి రూరల్ నవంబర్ 18 ప్రభాతవార్త*

:యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లు అధికారులు, విద్యార్థులు, ఉద్యోగులతో మాదకద్రవ్యాల నిరోధక సామూహిక ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. గంజాయి తోపాటు ఇతర మత్తు పదార్థాలు అమ్మినా,కొనుగోలు చేసి అక్రమ



రవాణా చేసిన వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని కోరారు.డ్రగ్స్ రహిత సమాజ ఏర్పాటులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు తెలిపారు,అనంతరం నషాముక్త్ భారత్ అభియాన్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ పోస్టర్ ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, టీజేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు, వైద్య శాఖ అధికారి డా.మనోహర్,జిల్లాలోని పలు విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త



# అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు



*బీబీనగర్, నవంబర్ 18 ప్రభాతవార్త:*

బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో సర్వే నంబర్ 339లో ఓ ప్రైవేట్ రియల్ ఎస్టేట్ సంస్థ ప్రభుత్వ పర్మిషన్లు లేకుండా అక్రమ కట్టడాలు చేపట్టారు. ఈ విషయమై గ్రామానికి చెందిన అక్రమ వెంచర్ మరియు అక్రమ కట్టడాలపై గ్రామస్థుడు జేరిపోతుల నాగేష్ గతంలో హెచ్ఎండిఏ తో పాటు కలెక్టర్ పంచాయతీ కార్యాలయాల్లో పలుమార్లు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా అధికారులు స్థలాన్ని పరిశీలించి అక్రమ నిర్మాణాలపై బాధ్యులకు నోటీసులు అందించినా ఎలాంటి స్పందన లేదు. దీంతో మంగళవారం అక్రమ నిర్మాణాలను గుర్తించిన అధికారులు అక్రమ నిర్మాణాల కూల్చివేతకు చర్యలు చేపట్టి వాటిని కూల్చి వేసినట్టు ఫిర్యాదు దారు నగేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి గూడూరు, బీబీనగర్ ఎంపీవో, పంచాయతీ రాజ్ శాఖ సిబ్బంది, రెవిన్యూ అధికారి, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పుస్తకాలు మంచి మిత్రునితో సమానం

పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్

*భువనగిరి రూరల్ నవంబర్ 18 ప్రభాతవార్త:*




58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వ్యాసరచన, క్విజ్ పోటీల కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆర్డీవో కృష్ణారెడ్డి,డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి,డిఎంహెచ్ఓ మనోహర్,భువనగిరి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ లు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు లైబ్రరీలలో ఉన్న అనేక పుస్తకాలు చదివి జనరల్ నాలెడ్జ్ ని పెంచుకోవాలని తెలిపారు. వ్యాసరచన, క్విజ్ పోటీలలో పాల్గొనడం ద్వారా తమ శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం ముఖ్య అతిథులకు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు షరీఫ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దర్గాయి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్, మాటూరు బాళేశ్వర్,కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ రఘు అఖిల,ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు,బీసీ గురుకుల నుండి నరసింహ, శ్రీనివాస, మైనార్టీ గురుకుల నుండి బిక్షపతి, విద్యార్థినీ,విద్యార్థులు, పట్టణ పుర ప్రముఖులు గ్రంథాలయ ఉద్యోగులు పాఠకులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్ గంజాయిని పారదోలాలే

## యువత ఉజ్వల భవిష్యత్తుపై పయనించాలి

తిరుమలగిరి నవంబర్ 18 (ప్రభాతవార్త

యువత మత్తుకు అలవాటు పడి భవిష్యత్తును చిన్నాభిన్నం చేసుకుంటున్నారని, సమాజం లోని ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలను వాడకుండా ఉండాలని కాలనీ వాసుల తో ప్రతిజ్ఞ చేయించి అలాంటి వారిలో మార్పు తీసుకొచ్చేందుకు కృషి చేయాలని ఏఎన్ఎం ధనమ్మ పిలుపునిచ్చారు. తిరుమలగిరి మండల కేంద్రంలోని మూడవ వార్డులో మత్తు పదార్థాల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో చిన్న వయసు నుండి మొదలుకొని పెద్ద వయసు వారు వరకు ముఖ్యంగా యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, అలాంటి వారిని గుర్తించి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేటట్లు చేయాలని వారు అన్నారు చిన్న వయసు



నుండి డబ్బుల కోసం నేరాలు హత్యలకు సైతం పాల్పడుతూ, మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని అలాంటివారు నుండి యువతను రక్షి ంచాలని వారు సూచించారు తల్లిదండ్రులు ఎంతో బాధ్యతగా తమ పిల్లలు ఉన్నతమైన స్థాయిలో ఉంటారని వారి కలలను కల్లలుగా చేస్తున్నారని, మత్తు పదార్థాల వల్ల మైండ్ తో పాటు, విచక్షణ శక్తిని కోల్పోతున్నారు అలాంటివారి నుండి యువతకు మత్తుకు దూరంగా ఉంచాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశాలు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల హామీలను అమలు చేయాలి

సూర్యాపేట టౌన్, నవంబర్ 18, (ప్రభాతవార్త:



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సాధనలో పాల్గొన్న ఉద్యమకారుల కు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు ప్రఫుల్ రాం రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ పట్టణ అధ్యక్షులుగా కట్ల రాజన్న ను నియామకం చేసి మాట్లాడారు. అదేవిధంగా ఉద్యమకారులకు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా విద్య, వైద్యం, ఉద్యమకారులకు 20 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు, టి యు జె ఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లెపు చంద్రన్న ప్రసాద్, జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ భైరాగి, తెలంగాణ టీయు జేఏసి రాష్ట్ర కమిటీ సభ్యురాలు గోనె విజయ, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి యూసుఫ్ షరీఫ్, జిల్లా నాయకులు ఎస్, కె సయ్యద్, దయాకర్, ఖమ్మం పాటి లక్ష్మ మ్మ, పులుగుజ్జు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ ప్రచార జాతను జయప్రదం చేయండి

సూర్యాపేట టౌన్, నవంబర్ 18, (ప్రభాతవార్త:

ఖమ్మంలో డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల ముగింపు ఉత్సవాలను జయప్రదం కోసం నవంబర్ 15న బాసరలో ప్రారంభమై, 24 వ తేదీన సోమవారం సూర్యాపేటకు వచ్చు ప్రచార జాతను జయప్రదం చేయాలని సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులను కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ధర్మభిక్షం భవనంలో జరిగిన కార్యవర్గ సమావేశం పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మ గాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడాతూ..భారత గడ్డపై వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాలు పూర్తి చేసుకుని దేశ స్వాతంత్రంలో ప్రాణ త్యాగాలు చేసి, అనేక ప్రజా సంఘాలను దేశవ్యాప్తంగా నిర్మించి వారి హక్కుల కోసం ముందుండి పోరాడి సాధించుకున్న చరిత్ర



కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ నిరంకుశ నిజాం సర్కారును తరిమి కొట్టి, తెలంగాణ కోసం నాలుగు వేల మంది అమరులై,10 లక్షల ఎకరాల భూమిని పంచి, 3000 గ్రామ స్వరాజ్యాలు సాధించిన పార్టీ సిపిఐ అని గుర్తు చేశారు. పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, ఎండి పాషా, రేగటి లింగయ్య, పెండ్ర కృష్ణ, దంతాల పద్మ రేఖ, తదితరులు పాల్గొన్నారు..

# కోతుల భయానికి ఇంటికి రేగు కంప

తిరుమలగిరి నవంబర్ 18 (ప్రభాతవార్త.



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో కోతుల భయానికి ఇంటిపై రేగు కంప పెట్టుకున్న సంఘటన చోటుచేసుకుంది గతంలో చుట్టుపక్కల వాళ్ళు పంచాయతీలు పెట్టుకుంటే నీ ఇంటికి కంపగొట్ట అనే సామెత కోతుల భయానికి నిజమైందని మున్సిపల్ వాసులు వాపోతున్నారు. తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో కోతులు విపరీతంగా వచ్చి ఇండ్లపై నుండి ఇంట్లో చేరి తినుబండరాలు మరియు తినే వస్తువులను ఆగమాగం చేస్తున్నాయని ఇంటి యజమానులు ఇంటిపై కోతుల భయానికి కంప పెట్టుకోవడం బాధాకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మున్సిపాలిటీ అధికారులు ఇప్పటికైనా స్పందించి కోతుల నివారణకు చర్యలు చేపట్టాలని మున్సి పాలిటీ ప్రజలు కోరుతున్నారు.

# స్థానిక సంస్థల కు చట్టబద్ధంగా రిజర్వేషన్లు కల్పించిన తర్వాతేస్థానిక ఎన్నికలు జరపాలి

తుంగతుర్తి . నవంబర్ 18.(ప్రభాతవార్త.



స్థానిక సంస్థలకు చట్టబద్ధంగా రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని మాజీ ఎంపీపీ గుండ గాని కవిత రాములు గౌడ్ డిమాండ్ చేశారు .మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు 42 రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్లామని కాంగ్రెస్ పార్టీ పదే పదే చెప్పి ప్రజలను మోసం చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పరంగా కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇచ్చేది ఏమిటి అని ప్రశ్నించారు .బీహార్ ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తెలంగాణలో ఇస్తున్నామని చెప్పి డ్రామాలాడిన అక్కడి ప్రజలు ఆ కాంగ్రెస్ పార్టీని నమ్మలేదని ఎద్దేవా చేశారు .జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచాక వాపును చూసి బలం అనుకుంటుందని భారీ బడ్జెట్ తో అనేక ప్రలోభాలకు ఓటర్లను ప్రలోభ పెట్టి గెలవడం జరిగిందని అన్నారు .స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ద రిజర్వేషన్ల తర్వాతే ఎన్నికలు జరపాలని లేనిచో బీసీలంతా ఏకమై తగిన గుణపాఠం చెప్తామని తెలిపారు.

# స్వాములకు అన్నప్రసాద వితరణ చేయడం అభినందనీయం

సూర్యాపేట టౌన్, నవంబర్18, (ప్రభాతవార్త:



స్వాములకు అన్నప్రసాద వితరణ చేయడం అభినందనీయమని అయ్యప్ప దేవాలయ కమిటీ సభ్యులు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో విద్యుత్ డీఈ శ్రీనివాసులు, ఏఈలు సురేష్, యశ్వంత్‌లు అన్నదాన వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈ శ్రీనివాసులు మాట్లాడుతూ మాలాధారణతో ఆరోగ్యం కాపాడుకోవచ్చన్నారు. 41 రోజుల దీక్ష తర్వాత శరీరాన్ని ఇవే నిబంధనలతో కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బెలిది శ్రీనివాస్, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, ఆలయ గురుస్వామి గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, గురుస్వాములు జేపీటీ, సంపత్, ఉపేందర్, నరేందర్ నాయుడు, విద్యుత్ సిబ్బంది శ్రీనివాస్, బాలకృష్ణ, ఉపేందర్, నరేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

.మోతె నవంబర్ 18 (ప్రభాత వార్త.



.మండలంలోని రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామంలోని శ్రీ రామ ఫంక్షన్ హాల్లో మంగళవారం నామవరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మట్టిపల్లి వెంకన్న మనుమరాల్ల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పి .పుల్లారావు, రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు వెలుగు వీరు, సోషల్ మీడియా అధ్యక్షుడు అరవపల్లి గణేష్ , గడ్డం రామిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, లింగయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కేజీ సేల్ ను సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట టౌన్, నవంబర్ 18, (ప్రభాతవార్త:



కేజీ సేల్ ను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వహకులు సతీష్ కుమార్ మంగళవారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఈనెల 24 వరకు అన్ని రకాల బ్రాండెడ్ అమ్మకాలు ఫ్యాక్టరీ అవుట్ లెట్ పురుషులు,మహిళలకు, పిల్లల కు ఉపయోగపడేలా కాటన్, జీన్స్ వంటి నాణ్యమైన వస్త్రాలు 999 రూపాయలకు తమ వద్ద కేజీ సేల్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వినియోగదారులు పాల్గొన్నారు...

# భార్య హత్య కేసులో భర్త కు రిమాండ్

మోతె నవంబర్ 18 (ప్రభాత వార్త..

.మండలంలోని సిరికొండ గ్రామంలో ఆదివారం రాత్రి అనుమానం పేరిట రోకలి బండతో మోది భార్యను హత్య చేసిన ఘటన లో మంగళవారం నిందితుడు వెంకన్న ను మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై అజయ్ కుమార్ అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి విచారణ అనంతరం కోర్టుకు రిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోతె పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సత్యనారాయణపురంలో నేటి నుంచి ఉర్సు ఉత్సవాలు

ఇల్లందు అర్బన్, నవంబర్ 18, (ప్రభాతవార్త:

సత్యనారాయణపురం గ్రామంలో గల హజరత్ నాగుల్ మీరా మోలా చాన్ దర్గా వద్ద 23వ ఉర్సు ఉత్సవాలను ఈ నెల 19, 20 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. మతసామరస్యానికి ప్రతీకగా జరగనున్న ఈ ఉత్సవాల్లో కుల, మత భేదాలు లేకుండా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కమిటీ సభ్యుల వివరాల ప్రకారం, నవంబర్ 19 సాయంత్రం 5 గంటలకు నెంబర్ 2 బస్తీలో గల హజరత్ ఖాసీం దుల్హ దర్గా షరీఫ్ నుంచి చాదర్ తీసుకురావడం జరుగుతుంది. అదే రోజు సాయంత్రం 6 గంటలకు సందడి కార్యక్రమం నిర్వహించనున్నారు.

# సిరిపురం మార్కెట్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి**



*రామన్నపేట, నవంబర్ 18 ప్రభాతవార్త*

సిరిపురం ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిలిచిపోయిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి లారీల కొరతను నివారించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా లారీలు రాక 1400 బస్తాల ధాన్యం నిలిచిపోవడంతో రైతు సంఘం,సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం పరిశీలన చేసి రైతులతో మాట్లాడి సమస్య అడిగి తెలుసుకుని అనంతరం ఆయన మాట్లాడారు .గత నెల 15 రోజులుగా రైతులు మార్కెట్లో ధాన్యం పోసి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇంకా 60 దాన్యం రాశులు ఉన్నాయని, రబీ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు ఓ వైపు దున్నకాలు మొదలుపెట్టి మరోవైపు మార్కెట్లలో పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. దాన్యం అమ్ముడుపోక చేతిలోకి డబ్బులు రాక పెట్టుబడులకు ఇబ్బంది అవుతుందని వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి లారీల కొరతను నివారించాలని డిమాండ్ చేశారు.దాన్యం కొనుగోలు చేయగానే రైతుకు ట్రక్ షీట్ ఇవ్వకుండా రైస్ మిల్లుల్లో దించిన తరువాత ఇవ్వడంతో రెండు రోజులు ఆలస్యంగా దించడంతో తరుగుడు ఏర్పడి రైతులకు కోత విధిస్తున్నారన్నారు. ఈ విషయంపై సివిల్ సప్లై డిఎం తో ఫోన్లో సంప్రదించి విన్నవించగా సమస్యను పరిష్కరించేస్తామని తెలిపినట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బలుగూరి అంజయ్య, మాజీ ఎంపిటిసి బదుగు రమేష్, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, నాయకులు దోమలపల్లి నరసింహ, దాడి మల్లారెడ్డి, కట్ట లక్ష్మా రెడ్డి, మార్తా భూపాల్ రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసరాకు ఆశగా

**నాలుగేళ్లుగా నిలిచిపోయిన కొత్త పెన్షన్ల మంజూరు**
**ఆశగా ఎదురు చూస్తున్న లబ్ధిదారులు**
**కొత్త ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్న కదలని**

*యాదాద్రిభువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

రాష్ట్రవ్యాప్తంగా నాలుగేళ్లుగా కొత్త ఆసరా పెన్షన్ల మంజూరు నిలిచిపోయిన నేపథ్యంలో, వికలాంగుల ,వృద్దులు, వితంతులు నేత గీత కార్మికులతో పాటు వృద్ధాప్య పెన్షన్లు, అనేక అర్హత కలిగిన పేద కుటుంబాలు తీవ్ర నిరాశలో మగ్గుతూ రోజులు గడుపుతున్నాయి. పాత ప్రభుత్వ కాలంలో వచ్చిన దరఖాస్తులు, కొత్త ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావొస్తున్నా ఇంకా కదలకుండా ఫైళ్లలోనే పొగొపోతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### దరఖాస్తు చేసుకున్నాం..

కొత్త పెన్షన్ల కోసం గత నాలుగేళ్లుగా దరఖాస్తులు చేస్తున్న మండల పరిషత్ కార్యాలయంలోని దరఖాస్తులు పేరుకు పోతున్నాయి తప్ప తమకు పెన్షన్ మంజూరు కావడంలేదని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయంపై స్థానిక అధికారులను ప్రశ్నిస్తే మీ యొక్క దరఖాస్తులు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయన్న సమాధానమే నాలుగేళ్లుగా వినిపిస్తోందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సచివాలయాల నుంచి మండల పరిషత్ కార్యాలయాల వరకు ఈ పెన్షన్ ఫైళ్ళు తిరుగుతున్నప్పటికీ, అసలు మంజూరు దిశగా పురోగతి లేకపోవడం లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు కోసం ఏళ్ల తరబడి నిరీక్షణ చేయక తప్పడం లేదు.

### నూతన ప్రభుత్వం రెండేళ్లు కావస్తున్నా..

.రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా, ఆసరా పెన్షన్ల విస్తరణపై స్పష్టమైన నిర్ణయం వెలువడకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా అర్హులందరికీ పెన్షన్ అన్న మాట వినిపించినా, అమలు మాత్రం ఇంకా గందరగోళంలోనే కొనసాగుతోంది. 2021 ఆగస్టు నెల నుంచి కొత్త పెన్షన్ మంజూరు లేకపోవడంతో భర్తలను కోల్పోయిన ఒంటరి మహిళలతో పాటు అంగవైకల్యంగా మారిన వికలాంగులకు, ఒంటరిగా జీవన గడుపుతున్న మహిళలు, 57 ఏళ్ల పైబడిన వృద్దులు నిత్యం కొత్త పెన్షన్ల మంజూరు చేయాలంటూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ లో ఎన్ని దరఖాస్తులు పెట్టిన తమ దరికి మాత్రం కొత్త పెన్షన్ మంజూరి చోటు రావడంలేదని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాదాద్రి జిల్లాలో ఇలాంటి వర్గాల్లో అర్హుల సంఖ్య రోజురోజుకు పెరుగుతూనే ఉంది. అయితే జాబితాల నవీకరణ లేకపోవడం, కొత్త ఆ బడ్జెట్ కేటాయింపు లేకపోవడం వల్ల పెన్షన్ల మంజూరు స్థిరంగా నిలిచిపోయినట్లు అధికారులు అప్రకటితంగా చెబుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇదిలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా 99026 పెన్షన్లు మంజూరు అయితే అందులో 36 673 ఓపీ ,1276 9 వికలాంగుల, 36 680 వితంతుల ,3475 చేనేత ,5492 గీత ,2494 వంటరి స్త్రీలు, 915మంది బీడీ కార్మికులకు ,584 ఫైలేరియా, 228 మంది చొప్పున దయాలసిస్ పెన్షన్లు పొందుతున్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

### పెన్షన్ ఒక్కటే ఆధారం..

.పలు గ్రామాల సందర్శనలో లబ్దిదారులు బాధాకరమైన పరిస్థితులను వివరించారు.ఔషధాలు కొనడానికి కూడా డబ్బు లేద ని,పెన్షన్ వస్తే గానీ బతుకుదెరువు సుఖపడదని ఒక వృద్దురాలు ప్రభాతవార్త తమ గోడు వెల్లబోసుకుంది.మరో వికలాంగుడు మాట్లాడుతూ, సర్టిఫికెట్లు ఉన్నా, అర్హత ఉన్నా,దస్త్రం కదల్లేదని ఎవరి దగ్గర అడిగినా వేచి ఉండమంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పేద కుటుంబాల ప్రతినిధులు, వృద్ధుల సంఘాలు, వికలాంగుల యూనియన్లునిరంతరం ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తున్నా, అమలు మాత్రం జరగకపోవడం వల్ల బాధితులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.

### ప్రభుత్వం వద్దే పెండింగ్..

.కుటుంబ యజమాని అంటే ఆసరా పెన్షన్ వచ్చే భర్త ఏదైనాకారణంతో మరణిస్తేనే అతడి స్థానంలో భార్యకు మంజూరుఅవుతుందని అధికారులు వెల్లడిస్తున్నారు. కొత్తవారికి పెన్షన్‌మంజూరు కావడంలేదని చెబుతున్నారు. నాలుగేదేళ్లుగాప్రభుత్వం వద్దే పెండింగ్ ఉందని వెల్లడిస్తున్నారు. ఎవరైనాకొత్తవారు దరఖాస్తు ఇస్తే తీసుకుంటున్నాం. ఆన్లైన్ లో నమోదుచేయడానికి ఆప్షన్ లేదని మండల స్థాయిలోని ఎంపీడీఓలు స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వంఅవకాశం కల్పిస్తే కొత్తవారి నుంచి దరఖాస్తులు తీసుకుని అర్హులైవారి జాబితా ఉన్నతాధికారులకు పంపిస్తామని వారుపేర్కొన్నారు.

# గీత కార్మికుల సమస్యల పరిష్కారానికై 22న రాష్ట్ర సదస్సు

**గీత పనివారల సంఘం నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు గౌడ్**

*చిట్యాల రూరల్, నవంబర్ 18, ప్రభాతవార్త*

:గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 22న హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సు ను విజయవంతం చేయాలని గీత పనివారల సంఘం నల్గొండ జిల్లా ప్రధానకార్యదర్శి బొడిగె సైదులు గౌడ్ కోరారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన గీతకార్మికులతో కలసి సదస్సు ప్రచార కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. గీత కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఎక్స్ గ్రేషియా బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గీత కార్మికులకు అందిస్తున్న ఆసరా పింఛన్లను రూ. 5వేలకు పెంచాలని కోరారు. జీవో500 ప్రకారం ప్రతి గ్రామ సొసైటీకీ చెట్ల పెంపకానికి కనీసం 10 ఎకరాల భూమిని కేటాయించాలని, రాజ్యాంగ సవరణ ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. రాష్ట్ర గీత పని వాళ్ళ సంఘం అధ్యక్షుడు బొమ్మ గాని ప్రభాకర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించినున్న ఈ సదస్సుకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్న నేపథ్యంలో జిల్లాలోని గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం నాయకులు మిద్దెల రామలింగయ్య, బొడిగె బక్కశెట్టి, ఉయ్యాల చంద్రయ్య, మారగోని యాదయ్య, గోపగోని అప్పులు, కొయగూర యాదయ్య, నమ్ముల కృష్ణయ్య, గోపగోని శెట్టయ్య, పాలెం జంగయ్య, చెదురుపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు వివరాలు ట్యాబ్ లో నమోదు చేయాలి



*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ధాన్యం కొనుగోలు వివరాలను సకాలంలో ట్యాబ్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించే ఐ కే పి,పి ఏ సి ఎస్, మెప్మా, ఎఫ్ పి ఓ లకు చెందిన అధికారులు, సిబ్బంది తో ఆయన సమావేశం నిర్వహించారు.రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించిన వెంటనే బిల్లులను పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ కార్యాలయం లో సమర్పిస్తే వేగవంతంగా రైతుల అకౌంట్ లో డబ్బులు జమ చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో విధుల పట్ల నిర్లక్ష ్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశమునకుజిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు, డి ఎస్ ఓ మోహన్ బాబు, డి ఎం రాము, డి సి ఓ ప్రవీణ్ కుమార్,వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యం

*మోతె, నవంబర్ 18 ప్రభాత వార్త.*

.డ్రగ్స్ రహిత సమాజమే ప్రభుత్వ లక్ష ్యం అని తహసీల్దార్ వెంకన్న, ఎంపీడీవో ఆంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిరోధకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించి ఉద్యోగులతో నషాముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డ్రగ్స్ నియంత్రణ పోరాటంలో ప్రతి పౌరుడు క్రియాశీల భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. గంజాయి,డ్రగ్స్ కొనుగోలు,అమ్మకం, అక్రమ రవాణా చట్టరీత్యా నేరమని, నేటి సమాజంలో డ్రగ్స్ యువతపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, మర్రిగూడెం, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్, గుర్రంపోడు, దామరచర్ల, అడవిదేవులపల్లి, నార్కెట్‌పల్లి

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

## శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం



*హుజూర్ నగర్ రూరల్ ,నవంబర్ 17 ,ప్రభాతవార్త*

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో ని శ్రీ ఆది వరాహ లక్ష్మి శ్రీ నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడుశ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అర్చకులు స్వామివారికి 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, శ్రీనివాసచార్యులు, ములుగు లింగం బాబు, సత్యవతి , ప్రభాకర్, సావిత్రి , సాయి చరణ్, రమాదేవి, కాంతయ్య ,రాజశేఖర్,పరమేష్, గోపాలకృష్ణ, నరేందర్,పార్వతి, సావిత్రమ్మ,కన్నమ్మ, ఆలయ సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## దేవాలయ పరిశీలనలో 100 సమస్యలు.



*భువనగిరిరూరల్ (.యాదగిరిగుట్ట,) నవంబర్ 18,ప్రభాతవార్త:*

యాదగిరిగుట్టలో మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ శాఖ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు నేతృత్వంలో భక్తులకు కలుగుతున్న అసౌకర్యాలు, భక్తులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు తెలుసుకోవడం కోసం దేవాలయ పరిసర ప్రాంతాలు కొండపైన కొండ కింద ఈరోజు పరిశీలించడం జరిగింది. పరిశీలన అనంతరం పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు మాట్లాడుతూ పరిశీలనలో 100 సమస్యలు ఉన్నాయని, ఈ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం రూపంలో కార్యనిర్వాణాధికారి, దేవాలయ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ, స్థానిక శాసనసభ్యులు, మంత్రి, ముఖ్య మంత్రి వరకు శాస్త్రీయ పద్ధతిలో వారి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఏసీబీ రైడ్ లో దొరికిన రామారావు పైన ఏసీబీ అధికారులు వివరాలు తెలియజేయాలని. దేవాలయ అధికారులు కూడా ఆ సంఘటన మీద స్పందించాలని డిమాండ్ చేశారు. భక్తులకు వసతి గదులు లేక ఇబ్బంది పడుతున్నారని, బస్టాండ్ ఆవరణలో పూర్తిగా అసౌకర్యంగా ఉందని, అధిక ధరలతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల స్థానాల్లో ఉద్యోగాలను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ,కొల్లూరీ రాజయ్య,పెరబోయిన మహేందర్ మున్సిపల్ శాఖ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్యా, మండల కార్యదర్శి కల్లపల్లి మహేందర్, పట్టణ సహాయ కార్యదర్శి పేరబోయిన బంగారి, మండల కార్యవర్గ సభ్యులు అరె పుష్ప, గోపగాని రాజు, రాయగిరి బాలకిషన్, గుండు వెంకటేష్,మద్దూరు భాగ్య, పాకాలపాటి రాజు, సుబ్బురీ నరసింహ, కోకల రవి తదితరులు పాల్గొన్నారు.



## శుభకార్యం పేరుతో వైద్య ఆరోగ్య సిబ్బంది విధులకు డుమ్మా

## వైద్యం కోసం వచ్చిన రోగుల ఎదురు చూపులు





*నేరేడుచర్ల, నవంబర్ 18 ప్రభాతవార్త*

నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మూకుమ్మడిగా ఆసుపత్రిని వదిలేసి శుభకార్యం పేరుతో విధులకు డుమ్మా కొట్టిన సంఘటన మంగళవారం నేరేడుచర్లలో జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాగిని సోదరుడి వివాహ వేడుకల సందర్భంగా వైద్యురాలు నాగిని గత మూడు రోజులుగా సెలవులో వెళ్లిపోయింది. అయితే వైద్యాధికారిని సోదరుడి వివాహ అనంతరం మిర్యాలగూడలో రిసెప్షన్ వేడుకలకు సిబ్బందిని ఆహ్వానించింది. ఈ నేపథ్యంలో కేవలం అటెండర్ మినహా మిగిలిన సిబ్బంది మొత్తం ఫంక్షన్ కు వెళ్లిపోవడంతో ఆసుపత్రి ఖాళీగా దర్శనమిచ్చింది. పాలకవీడు మండలంలోని అలింగాపురం గ్రామానికి చెందిన తేలం కోటేశ్వరరావు కు కుక్క కరవడంతో వెంటనే వైద్యం చేయించుకోవడం కోసం 15 కిలోమీటర్ల దూరం నుంచి నేరేడుచర్ల పీహెచ్సీ కి వచ్చారు.వైద్యులు, సిబ్బంది ఎవరూ లేరు. మరో కొంత మంది జ్వరంతో వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చి పడిగాపులు కాశారు. చివరికి సిబ్బంది కూడా లేకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రిలను ఆశ్రయించి గ్రామాలకు తిరిగి వెళ్లారు. విధుల పట్ల నిరక్ష్యం వహించి ఆసుపత్రిని వదిలేసి వెళ్లిన కిందిస్థాయి వైద్య సిబ్బందిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## బాలికలను చదివిద్దాం ఎదుగుదలకు చేయూతనిద్దాం



*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 18, ప్రభాతవా*

బాలికలను చదివిద్దాం వారి ఎదుగుదలకు తోడ్పాటు నందిద్దాం అంటూ బాలిక సంరక్షణ అవగాహన కార్యక్రమం హుజూర్ నగర్ పట్టణం లో ని మైనార్టీ బాలికల పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేస్తే చట్టపరంగా చర్యలు ఉంటా యని తెలిపారు. బాలికలకు 18 సంవత్సరా లు నిండిన తర్వాత నే పెళ్లి చేయాలని చిన్న వయ సు లో పెళ్లి చేస్తే శారీరక సమస్య లు వస్తాయని తల్లి బిడ్డకు అది ప్రమాదకరం అని తెలిపారు. ప్రతి ఒక్కరూ అబ్బాయిలతో సమానంగా ఆడపిల్లలను చదివించి వారి అభ్యున్నతి కి తోడ్పడాలని కోరారు. బాలికల, మహిళ హక్కుల పై విద్యార్థినులకు పూర్తి స్థాయిలో అవగా హన కల్పించి వారి సందేహాలను నివృత్తి చేశా రు. ఈ కార్యక్రమం లో మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య,, కళాశాల ప్రిన్సి పల్ రెహనా, రిసోర్స్ పర్సన్ కళ్యాణి, టీచర్లు సునీత, శైలజ, షబానా విద్యార్థినిలు పాల్గొన్నా రు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.

*భువనగిరిరూరల్ (.యాదగిరిగుట్ట,) నవంబర్ 18,ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసారు, ఈ సందర్భంగా ఆసుపత్రి లోని అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు,చేసి ఎంత మంది సిబ్బంది విధులకు హాజరయ్యారో చూసారు. డాక్టర్స్, హాస్పిటల్ సిబ్బంది రెగ్యులర్ గా వస్తున్నారా లేదా అని ఆరా తీశారు. సమయ పాలన పాటించి వచ్చే పేషెంట్లకు సమయానికి వైద్యం అందించాలన్నారు. ఓపి రిజిస్టర్ ని చెక్ చేశారు. ప్రతి రోజూ ఆసుపత్రికి ఎంత మంది రోగులు వస్తున్నారని ఆసుపత్రి సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు.మందుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చిన పేషంట్ లతో కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు,వైద్య సిబ్బంది సరిగ్గా వైద్యం చేస్తున్నారా అని ఆరా తీశారు. వైద్యులు, వైద్య సిబ్బంది సకాలంలో హాజరై రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంరక్షణ బాధ్యతగా నడుచుకోవాలి



*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 18, ప్రభాత్ వార్త:*

హుజూర్ నగర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అంగన్వాడీ సెంటర్ 7 లో మంగళవారం వయో వృద్ధుల హక్కుల రక్షణ, వారి భద్రత సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ లిఖిత పాల్గొని మాట్లాడుతూ తల్లిదండ్రు లు సీనియర్ సిటిజన్ల నిర్వహణ సంక్షేమ చట్టం2007 వారి రక్షణ, హక్కుల ను తెలియ జేస్తుందన్నారు. వృద్ధులపై వేధింపులు, సంరక్షణ సంక్షేమం పై నిరక్ష్యం ఆస్తి ఆక్రమణ సమస్యల పై చట్ట పరమైన రక్షణ చర్యలు ఉన్న విషయం తెలుసుకొని వారి సంక్షేమం కోసం కృషి చేయాలి అన్నారు. అలాగే కార్యక్రమంలో భాగంగా ప్రభు త్వం చేపట్టిన నషా ముక్త్ భారత్ కార్యక్రమం సైతం ప్రజలకు అవగాహన లో భాగంగా యువతను డ్రగ్స్, గుట్కా, మద్యం వంటి మత్తు పదార్థాల నుండి దూరంగా ఉంచాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు, యువత మహిళా సమూహాలతో కలిసి యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ నిర్వహించారు.అధికారులు మాట్లాడుతూసమాజం మొత్తం కలిసి పనిచేస్తే నే వృద్ధులు సురక్షి తంగా, యువత ఆరోగ్యంగా ఉండే సమాజాన్ని నిర్మించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్ సోమమ్మ అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

## గరిడేపల్లి లో ఘనంగా పంబారట్టు





*గరిడేపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన గరిడేపల్లి లో మంగళవారం అయ్యప్ప స్వామి దేవాలయంలో పంబారట్టు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి దేవాలయంలో వేకువ జాము నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప భక్తులు స్వామివారిని కలశాలతో పంబారట్టు కార్యక్రమానికి ఊరేగింపుగా తీసుకువెళ్లారు. అయ్యప్ప స్వామి భక్తులు మహిళలు మేళతాళాలతో భజనలతో సుమారు కిలోమీటర్ దూరంలో ఉన్న తాళ్ల చెరువు వద్దకు తీసుకువెళ్లి స్వామివారికి జలాభిషేకం చేశారు. అనంతరం మంగళవారం రాత్రి అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలాధారణ ధరించిన అయ్యప్ప భక్తులంతా పడిపూజ నిర్వహించారు. హైదరాబాదు నుంచి వచ్చిన ప్రత్యేక వేద పండితుల ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, మహిళలు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభు శివునికి సింహాసనం బహుకరణ

*మేళ్లచెరువు నవంబర్ 18 ప్రభాతవా*

స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి



వారి ఆలయమునకు మంగళవారం భక్తులు సారంగి శేఖర్ ,ఉపేంద్ర ,సాద్విక్ , స్నేహిత లు ఒక లక్ష పదివేల రూపాయల విలువచేసే టేకు కర్రతో చేసిన సింహాసనం బహుకరించారు . దాతలను ఆలయ అర్చకులు ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి నాగెళ్ల శంభిరెడ్డి, చైర్మన్ శాగం రెడ్డి శంభిరెడ్డి, కొంకపాక శివ విష్ణువర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, కొండా రెడ్డి , లంకెల నరసింహారెడ్డి ధర్మకర్తలు భక్తులు పాల్గొన్నారు

# రాజేష్ మృతికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

## కొడుకు మృతితో రోడ్డున పడ్డామని తల్లి ఆవేదన

## సమగ్ర విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలని కుటుంబ సభ్యుల డిమాండ్

## డిఎస్పీ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ

*కోదాడ, నవంబర్ 18, ప్రభాతవార్త :*

సీఎం రిలీఫ్ ఫండ్ అవినీతివ్యవహారంలో పోలీసులు రిమాండ్ కు పంపిన పట్టణానికి చెందిన కర్ల రాజేష్ హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూమృతి చెందిన విషయం తెలిసిందే. అయితే రాజేష్ మృతి పట్ల పలు అనుమానాలు ఉన్నాయని న్యాయ విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని రాజేష్ తల్లి, కుటుంబ సభ్యులు, బంధువులు మిత్రులు ధర్మ ధర్మ సమాజ్ పార్టీ బాధ్యులు ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రధాన రహదారి పై ర్యాలీ నిర్వహిస్తూ డిఎస్పి కార్యాలయంకు చేరుకొని డిఎస్పి శ్రీధర్ రెడ్డికి



వినతిపత్రం అందజేశారు సీఎం రిలీఫ్ ఫండ్ నగదు విషయంలో తన కుమారుడిని ఈ నెల నాలుగో తేదీన చిలుకూరు పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి కేసు నమోదు చేసి రిమాండ్ చేసిఎనిమిదవ తేదీన హుజూర్నగర్ జైలుకు పంపించారని అనంతరం అనారోగ్యంతో ఉన్న తన కుమారుడి ని వైద్యం కోసం హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి, మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించి ఆదివారం శవంగా అప్పగించారని మృతుని తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడి మృతి పట్ల పలు అనుమానాలు ఉన్నాయని, సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే తన కుటుంబాన్ని పోషించే తన పెద్ద కొడుకు లేకపోవడంతో తన కుటుంబం రోడ్డున పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబాన్ని ఆదుకోవాలని డీఎస్పీ ఆర్డీవో లను



కోరారు. ఇందుకు ఆర్డిఓ సూర్యనారాయణ మాట్లాడుతూ రాజేష్ మృతి బాధాకరమని, కుటుంబానికి ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, కోదాడ మున్సిపాలిటీలో కుటుంబ సభ్యులలో ఒకరికిఉద్యోగం తోపాటు, కొంత ఆర్థిక సాయం అందించేందుకు జిల్లాకలెక్టర్ తో మాట్లాడతానని హామీ ఇచ్చారు. డీఎస్పీ, ఆర్డీవో భరోసా మేరకు ఆందోళనను విరమించారు. కాగా తక్షణ ఖర్చుల నిమిత్తం మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు 50 వేల రూపాయలను రాజేష్ కుటుంబానికి అందిస్తానని హామీ ఇచ్చారు. విచారణకు హైకోర్టు ఆదేశం... మృతుని తల్లి హైకోర్టులో పోలీసులను బాధ్యులు చేస్తూ లంచ్ మోషన్ పిటీషన్ దాఖలు చేయగా హైకోర్టు విచారణకు ఆదేశించినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కృషి

## పల్లె దవాఖాన వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

*మునగాల, నవంబర్ 18, ప్రభాతవార*

:గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తామని, పల్లె దవాఖాన సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కృష్ణా నగర్ లో ఎన్ఆర్ఇజిఎస్ నిధులు 20 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ పంచాయతీ నూతన భవనం ను, తాడ్వాయి లో పల్లె దవాఖాన ను మంగళవారం ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యాలయమునకు కావలసిన అవసరాల కు నిధులు కేటాయిస్తానని తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, ప్రజలందరూ తెలంగాణ ప్రజా



ప్రభుత్వంను ఆదరించాలని కోరారు. భవనాలు లేని ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మిస్తామని తెలిపారు.పల్లె ప్రజలకు వైద్య సేవలు చేరువలో చేసేందుకు పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం అన్ని రంగాల ప్రజల కు సహకారాన్ని అందిస్తుందన్నారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు,పార్టీ నాయకులు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ని శాలువాల తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కోదాడ



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్,వేపూరు తిరుపతమ్మ సుధీర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, నాయకులు నల్లపాటి .శ్రీనివాస్ ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ సరిత ,ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ వివిధ శాఖల అధికారులు పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హాలియాలో ఘనంగా నషా ముక్త భారత్ అభియాన్ ర్యాలీ.

## డ్రగ్స్ ముక్త భారత్ గా తీర్చిదిద్దాలని ప్రతిజ్ఞ.

*హాలియా ప్రభాతవార్త , నవంబర్ 18*

హాలియా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిపారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల మేరకు దేశాన్ని మాదక ద్రవ్యాల బెడద నుండి దూరంగా ఉంచి "డ్రగ్స్ ముక్త భారత్"గా తీర్చిదిద్దడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా మున్సిపల్ ఆఫీస్ నుండి హాలియా సెంటర్ వరకు మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఎస్ హెచ్ జీ ఆర్పీలు, టైం స్కూల్ విద్యార్థులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు




డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించి మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్ మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గా రెడ్డి మాట్లాడుతూ యువత భవిష్యత్తు దేశానికి వెన్నెముకలుగా నిలుస్తారని, ముఖ్యంగా 25 ఏండ్ల లోపు ఉన్న యువత డ్రగ్స్ బారిన పడకుండా సమాజం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ కొనుగోలు, అమ్మకం, వినియోగం, అక్రమ రవాణా వంటి అంశాలను గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పునరావాసం కోసం ప్రభుత్వం అందిస్తున్న టోల్ ఫ్రీ నంబర్ 14446 ను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ రవికుమార్, టీ ఎం సీ పద్మ, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ సరిత, రమాదేవి, జూనియర్ కాలేజీ లెక్చరర్లు, అంగన్వాడీ టీచర్స్, మున్సిపల్ సిబ్బంది, ఎస్ ఎచ్ జీ ఆర్పీలు, టైం స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బడిబయట విద్యార్థులను గుర్తించండి:ఎంఇఓ

*అశ్వారావుపేట టౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త:*

మండలంలోని ప్రతి హేబిటేషన్ లోను బడిబయటి విద్యార్థులను, డ్రాప్ అవుట్స్ ను గుర్తించాలని మండల విద్యా శాఖ అధి!!కారి పొన్నగంటి ప్రసాదరావుసూచించారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో మంగళవారం ఉదయంసిఆర్పిలు, ప్రత్యేక విద్యా బోధకులు, ఐఇఆర్పి లతో సమన్వయ సమావేశాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ప్రణాళికతో ప్రతీహేబిటేషన్ నందు సర్వే నిర్వహించి బడిబయటి విద్యార్థులను గుర్తించాలని,వాటిని సంబంధిత నివేదికలో పొందుపర్చి ఎంఐఎస్, సిసిఓల సహకారంతో ప్రబంధ్పోర్టల్ లో నమోదు చేయాలని డిశంబర్ 31 వరకు ఈ సర్వే పూర్తి చేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు, ప్రత్యేక విద్యా బోధకులు,ఐఇఆర్పిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో గ్రీన్ గ్రాడ్యుయేషన్ డే

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త:*




స్థానిక వ్యవసాయ కళాశాలలో గ్రీన్ గ్రాడ్యుయేషన్ డే అనే వినూత్నకార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణకు గుర్తుగానిర్వహించే ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించినట్లు కళాశాల డీన్హేమంత్కుమార్ తెలిపారు. పర్యావరణ హితంగా, ప్రకృతిని కాపాడే బాధ్యతలో,విద్యార్థుల్లో హరిత స్ఫూర్తిని పెంపొందించడం కోసం తెలిపారు. ఈ కార్యక్రమంలోభాగంగా కళాశాలలోని మొదటి సంవత్సరం విద్యార్థిఒక మొక్కను నాటారు. ముఖ్యంగా కొబ్బరి ( ఇరవై రకాలు) మొక్కలను నాటారు. ఇలాప్రతి ఒక్క విద్యార్థి నాలుగు సంవత్సరాల వ్యవదిలో ఆ మొక్కను పోషించిపెంచాల్సిన భాధ్యతను స్వీకరిస్తారని అన్నారు. ఒక్క విద్యార్థి పర్యావరణహితంగా ఆలోచించాలని, తము నాటే మొక్కను ఒక మంచి అనుభూతిగా మార్చుకోవాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నీలిమ, డాక్టర్ ఐవిశ్రీనివాస్రెడ్డి, శ్రావణ్ కుమార్, కృష్ణతేజ, శ్రీజన్, శిరీష తదిరులుపాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ప్రత్యామ్నాయం చూపించాలి

*అశ్వారావుపేట టౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో పేదలు వేసుకున్న గృహాలను ఎటువంటిహెచ్చరికలు లేకుండా అర్థరాత్రి జెసిబిలతో రెవెన్యూ, పోలీస్ యంత్రాంగంకలిసి ద్వంసం చేయడాన్ని సిపిఐ ఎంఎల్ మాస్కలెన్ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు గోకినేపల్లి ప్రభాకర్ ఖండిరచారు. గత రెండేళ్ళుగా200ల కుటుంబాల వారు ఇండ్లు నిర్మాణం చేసుకొని జీవిస్తున్నారనిఅకస్మాత్తుగా ఇండ్లను ద్వంసం చేయడం బాధాకరమైన విషయమని వారికి ప్రత్యామ్నాయం చూపించాలని డిమాండ్ చేశారు.

## రహదారుల దుస్తితిపై నేడు ఎంపిడిఓకు వినతి

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త:*

దెబ్బతిన్న రహదారుల దుస్తితిపై నేడు ఎంపిఇఓకు బిఆర్ఎస్ పార్టీఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరుగుతుందని పట్టణ అద్యక్షులు సత్యవరపుసంపూర్ణ ఓ ప్రకటనలో తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పిలుపుమేరకు స్థానిక రింగ్రోడ్ సెంటర్ నుండి ఎంపిడిఓ కార్యాలయానికి చేరుకోవడం జరుగుతుందని కావున పార్టీ శ్రేణులు హాజరు కావాలని కోరారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

*ఖమ్మం నవంబర్ 18*



ఆకాంక్ష ట్రస్టు ఆధ్వర్యంలో కొణిజర్ల మండలంలోని అన్నారం గ్రామంలో సోమవారం శ్రీరక్ష హాస్పటల్ సౌజన్యంతో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరంలో అనేకమందిని పరీక్షించి ఉచితంగా మందులు అందచేశారు, అలాగే కొన్ని రకాలవ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు., ఈ కార్యక్రమంలో వంగూరు వెంకటేశ్వ రరావుత ోపాటు శివ,డాక్టర్లు కృపా,అరుణ్, మలాకర్.శ్రీకాంత్, అచ్యుత్, బాలు తదితరులు పాల్గొన్నారు.

